నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 10 మార్చి 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50 | సంపుటి 18 | సంచిక 138
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. ఏకాదశి ఉ.9.52, పుష్యమి రా.2.32, వర్జ్యం ఉ.10.27 నుంచి 12.04 వరకు రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.35 నుంచి 1.22 వరకు




# జయహో టీమిండియా

● అదరగొట్టిన భారత బౌలర్లు ● 251కి కివీస్‌ను కట్టడి చేసిన టీమిండియా ● 4 వికెట్ల తేడాతో ఇండియా విన్ ● 252 పరుగుల టార్గెట్‌ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన ● రాణించిన హిట్ మ్యాన్... కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ● అసాధారణ ఆట... అసాధారణ ఫలితం... ● టీమిండియా విజయంపై ప్రధాని మోడీ స్పందన ● దేశం గర్విస్తోందన్న ప్రధాని నరేంద్ర మోడీ

దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో టీమిండియా విజయం సాధించడంతో యావత్ భారవతాని పులకించిపోయింది. వన్డే ఫార్మాట్ లో నిర్వహించిన ఈ టోర్నీలో టీమిండియా ఛాంపియన్‌గా అవతరించింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఒక అసాధారణ ఆట... ఒక అసాధారణ ఫలితం అంటూ టీమిండియా గెలుపును కీర్తించారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని ఇంటికి తీసుకువస్తున్న మన క్రికెట్ టీమ్ ప్రదర్శన పట్ల గర్విస్తున్నాను. టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడారు. అమోఘమైన ఆల్ రౌండ్ షోతో అలరించిన మన జట్టుకు శుభాభినందనలు అంటూ మోడీ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

7లో

---

అమెరికా నాటో నుంచి
## నిష్క్రమించాలి



● నాటో కూటమి నుంచి అమెరికా నిష్క్రమించాలి ● ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సూచన

వివరాలు-6లో

---

ఈ గర్జనలను
## సంరక్షిద్దాం

● మధ్యప్రదేశ్ టైగర్ సఫారీకి మాధవ్ టైగర్ రిజర్వ్ హోదా ● తొమ్మిదవ టైగర్ రిజర్వ్ ప్రారంభించిన ప్రధాని మోడీ

దేశం 58వ టైగర్ రిజర్వ్ను చేర్చిన తర్వాత భారతదేశం యొక్క గొప్ప వన్యప్రాణుల వైవిధ్యం మరియు పరిరక్షణ పట్ల సాంస్కృతిక నిబద్ధతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం హైలైట్ చేశారు.



6లో

---

రాములమ్మకు
## భలే ఛాన్స్



● ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్ శంకర్ నాయక్ ● పేర్లు ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్టానం

వివరాలు-3లో

---

ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి
## కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

● నేతన్నలకు 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు ● మార్కండేయ భవన నిర్మాణానికి రూ. కోటి ● కులగణనపై ప్రభుత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారు ● నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన 8వ పద్మశాలీ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర. తెలంగాణ ఉద్యమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో త్యాగాలు చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం నీడ లేని వాళ్లకు తన ఇల్లును ఇచ్చారు కొండా లక్ష్మణ్ బాపూజీ. నీడనిచ్చిన ఆయనను తెలంగాణ వచ్చిన తర్వాత నిలువనీడ లేకుండా చేశారు కొందరు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం కనీసం చూసేందుకు కూడా వెళ్లలేదు.



3లో

---

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

---

ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తగా
## ఎదగాలి



2లో

● మహిళల ఆర్థిక ఉన్నతికి చంద్రబాబు ప్రాధాన్యం ● మగువల రక్షణకు శక్తి యాప్ రూపకల్పన ● ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు ● రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలు జయశ్రీ ● మహిళా విభాగం అధ్యక్షురాలిగా వావిలాల సరళాదేవి ప్రమాణం ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

---

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా
## కావలి గ్రీష్మ, బీద రవీంద్ర, టి నాయుడు



2లో

● బీజేపీకి ఒకటి, జనసేనకు ఒకటి ● మొత్తం ఐదు స్థానాలు ● లోకేష్ అనుచరులకే సీట్లు

చంద్రబాబు నాయుడు స్కిల్ కేసులో అరెస్ట్ అయిన సందర్భంలో, బాబుకు అనుకూలంగా, కీలక భూమిక వహించిన వ్యక్తులకు పార్టీ సీట్లను ఖరారు చేసింది. ఆదివారం ఉదయం నుంచి అనూహ్యంగా మార్పులు చోటు చేసుకోవడంతో తెరమీదకు వచ్చిన కొందరి పేర్లు అనూహ్యంగా నిముషాల్లో తెరమరుగై పోయాయి.

---

మహిళలు ఎప్పుడూ
## మహారాణులే

● మేనిఫెస్టోలో కూడా మహిళలకు తొలి ప్రాధాన్యత ● పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు ● మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి ● కేజీహెచ్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



2లో

---

ప్రభుత్వ భూములు
## అమ్మరాదు



● ప్రభుత్వ హాస్టళ్ళు - గురుకులాలు స్వంత భవనాలు నిర్మించాలి ● అద్దె బకాయిలు చెల్లించాలని వేలాది మందితో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా

వివరాలు-3లో

## అమరావతికి మరో మణిహారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ రాజధాని అమరావతి కేంద్రంగా ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. రాజధాని పనులు ఈ నెల 15 లోగా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే టెండర్లను పిలిచింది. దాదావు రూ 40 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభిస్తోంది. కేంద్రం ఇప్పటికే అమరావతి ప్రత్యేక రైల్వే లైన్ కు ఆమోదం తెలిపింది. ఇప్పుడు అమరావతితో పాటుగా శ్రీకాకుళంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు దిశగా కసరత్తు మొదలైంది. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలు రాజధాని అమరావతి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ ఏర్పాటు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెండు గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఒకటి అమరావతిలో.. మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటుచేయాలని ఆలోచన చేస్తోంది. ఇందు కోసం ప్రీ-ఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఏపీ విమానాశ్రయాల అభివృఎద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్లను ఆహ్వానించింది. ఆన్‌లైన్‌లో టెండర్ల దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చింది. ఈ నెల 24న సాంకేతిక బిడ్‌లు, 27న ఫైనాన్షియల్ బిడ్‌లు తెరవనుంది. అమరావతి అంతర్జా తీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థ సూచించా లని నిబంధనల్లో పేర్కొంది. సైలెంట్‌గా గర్భవతైన తెలుగు స్టార్ హీరోయిన్, హీరో వల్లే అయ్యానంటూ కామెంట్ ఏ విధానంలో వెళ్లాలి శ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ఏపీఏడీసీ వివరించింది. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను రెడీ చేయాలని తెలిపింది. ఒక్కో విమానాశ్రయ నిర్మాణానికి అయ్యే ఖర్చు ఎంత..

ఎన్ని దశల్లో వీటిని చేపట్టాలనేది సూచించాలని స్పష్టం చేసింది. అదే విధంగా ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్యం, జాయింట్ వెంచర్ వంటి విధానాల్లో దేనిని అనుసరిస్తే ప్రయోజనం ఉంటుందో సూచించాలని పేర్కొంది. ఈ రెండు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ..అంచనాలను సిద్ధం చేయాలని సూచించింది.

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా
# కావలి గ్రీష్మ, బీద రవీంద్ర, బిటి నాయుడు

**● బీజేపీకి ఒకటి, జనసేనకు ఒకటి ● మొత్తం ఐదు స్థానాలు ● లోకేష్ అనుచరులకే సీట్లు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టిడిపి అభ్యర్థులుగా కావలి గ్రీష్మ (శ్రీకాకుళం జిల్లా, మాజీ స్పీకర్ ప్రతిభ భారతి కుమార్తె) బీద రవీంద్ర (నెల్లూరు జిల్లా. టిడిపి రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు సోదరుడు) బి.టి నాయుడు (రాయలసీమ జిల్లా, సిట్టింగ్ ఎమ్మెల్సీ, న్యాయవాది. చంద్రబాబు నాయుడు స్కిల్ కేసులో అరెస్ట్ అయిన సందర్భంలో, బాబుకు అనుకూలంగా, కీలక భూమిక వహించిన వ్యక్తులకు పార్టీ సీట్లను ఖరారు చేసింది. ఆదివారం ఉదయం నుంచి అనూహ్యంగా మార్పులు చోటు చేసుకోవడంతో తెరమీదకు వచ్చిన కొందరి పేర్లు అనూహ్యంగా నిముషాల్లో తెరమరుగై పోయాయి. బీజేపీ చివరి నిముషంలో తమకూ ఒక సీటు కావాలని వత్తిడి తీసుకురావడంతో మార్పులు అనివార్యంగా చోటుచేసుకున్నాయి. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ఎమ్మెల్సీ సీటు ఖరారు అయినట్టు ఆదివారం విజయవాడలోపి పార్టీ వర్గాలు ప్రకటించాయి. సోమవారం నామినేషన్ దాఖలు చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయనకు పార్టీ నేతల నుంచి కూడా సమాచారం అందింది. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం నుంచి గొల్లపూడిలోని దేవినేని ఇంటి వద్ద పార్టీ కార్యకర్తలు, నాయకులతో హడావుడిగా ఉంది. అయితే రాత్ర ఏ గంటలకు కొత్త పేర్లను ఖరారు చేయడంతో ఆశావహులంతా నీరుగారి పోయారు. ఎమ్మెల్సీలు యనమల రామకృాఎష్ణుడు, పరుచూరి అశోక్ బాబు, బీటీ నాయుడు, దువ్వారపు రామారావుల పదవీ కాలం ఈ నెల 29వ తేదీతో ముగుస్తోంది. జంగా కృాఎష్ణమూర్తి సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఈ ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానాన్ని మిత్రపక్షమైన జనసేనకు టీడీపీ కేటాయించింది. ఈ క్రమంలో ఆ పార్టీ తరవున కొణిదెల నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. మిగతా నాలుగు స్థానాల కోసం టీడీపీ ఆశావహుల్లో తీవ్ర పోటీ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులో భాగంగా జనసేన, బీజేపీకి సీట్లు త్యాగం చేసిన నేతలతో పాటు, సీనియర్ నేతలు, పోటీ చేసి ఓడిపోయిన వారు ఈ పోటీలో ముందున్నారు. నామినేషన్ దాఖలుకు మరో 48 గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేశ్‌ను ఆశావహులు కలిసి తమకు అవకాశం కల్పించాలని విన్నవించుకున్నారు. ప్రస్తుతం ఆశావహుల్లో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వంగవీటి రాధా, పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, కొమ్మాలపాటి రవిచంద్ర, మాజీ మంత్రి కేఎస్ జవహర్, బుద్దా వెంకన్న, వైసీపీ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి టీడీపీలో చేరిన మాజీ మంత్రి మోపిదేవి వెంకట రమణ, పల్లం సరోజిని, కేఈ ప్రభాకర్, ఏరాసు ప్రతాప్ రెడ్డి, రెడ్డి సుబ్రమణ్యం, మల్లెల లింగారెడ్డి, తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి, పరసా రత్నం, ఏఎస్ రామకృాఎష్ణ, మంతెన సత్యనారాయణరాజు, రుద్రరాజు పద్మరాజు, మహ్మద్ నజీర్, షేక్ నాగుల్ మీరా ఉన్నారు. అయితే వీరి అందరి అంచనాలకు భిన్నంగా సీట్లు టీడీపీ సీట్లు ఖరారు చేసింది.



## నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :అధికారం కోసం ఇష్టా రీతిన హామీలు ఇచ్చి, రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా తాత్సారం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. జగన్ హయాంలోనే ఉన్నత విద్య, విద్యా పథకాలు పక్కాగా అమలు అయ్యాయన్న ఆయన తక్షణమే ఫీజులు రియంబర్స్మెంట్ నిధులు విడిచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 12వ తేదీన ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విజయవాడలోని గుణదల లో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం పలు నియోజకవర్గ ఇన్చార్జీలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన ఫీజు పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉండాలని ఫీజు పోరు యువత పోరు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల జీవితాలను కూటమి ప్రభుత్వం నాశనం చేసిందన్న ఆయన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. జగన్ తెచ్చిన పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించే విధంగా గ్రామం పట్టణం పల్లె వీధివాడ అని తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ వైఎస్ఆర్, జగన్ హయంలో పేద ప్రజలు ధీమాగా ఉండేవారని, చదువు విషయంలో ఎప్పుడు బెంగ పడేవారు కాదన్నారు.

# ప్రతి ఇంటి మహిళ పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

**● మహిళల ఆర్థిక ఉన్నతికి చంద్రబాబు ప్రాధాన్యం ● మగుల రక్షణకు శక్తి యాప్ రూపకల్పన ● ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు ● రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలు జయశ్రీ, ● మహిళా విభాగం అధ్యక్షురాలిగా వావిలాల సరళాదేవి ప్రమాణం ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మహిళల ఆర్థిక వృాఎద్ధితోనే సమాజాభివృాఎద్ధి సాధ్యమని గ్రహించిన తమ ప్రభుత్వం వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుందని, ప్రతి ఇంటిని నుంచి ఓ మహిళను పారిశ్రామిక వేత్తగా రూపొందించేలా పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఈ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షురాలు, మహళా అధ్యక్షురాలి ప్రమాణస్వీకారం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్ర సవిత మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతకి అన్న ఎన్టీఆర్ తో పాటు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలతోనే అభివృాఎద్ధి సాధ్యమని నమ్మిన అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా మహిళా యూనివర్సిటీని ప్రారంభించారన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తిలో సగ భాగం కల్పించారన్నరు. సీఎం చంద్రబాబునాయుడు సైతం తన పాలనలో మహిళలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. విద్యా, ఉద్యోగావకాశాల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. రాజకీయాల్లోనూ వారికి ప్రాధాన్యమిచ్చారన్నారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా భరోసా ఇస్తూ పథకాలు రూపకల్పన చేశారన్నారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్య కల్పించారు. దీపం పథకానికి శ్రీకారం చూట్టారన్నారు. ప్రస్తుత క్యాబినెట్ లో ముగ్గురు మహిళలకు కీలక శాఖల బాధ్యతలు అప్పగించారన్నారు. త్వరలో నిర్వహించబోయే మెగా డీఎస్సీలో మహిళలకు టీచర్ పోస్టులు లభించేలా ఉచిత ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభించబోతున్నారు. ఈ కోచింగ్ వల్ల ఇంటి వద్ద ఉండే మహిళలకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. మహిళా రక్షణకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తూ, శక్తి యాప్ రూపొందిస్తున్నారన్నారు.

**ఆడ బిడ్డల పట్ల వివక్ష చూపొద్దు :** ఆడబిడ్డల పట్ల నిర్లక్ష్య ధోరణి, వివక్ష సరికాదని మంత్రి సవిత తెలిపారు. మగ బిడ్డలతో సమానంగా ఆడ బిడ్డలకు అన్ని అవకాశలూ కల్పించాలన్నారు. అదే సమయంలో మగ బిడ్డలకు తోటి మహిళలతో గౌరవప్రదంగా మెలిగేలా చూడాలన్నారు. ఆడ బిడ్డల విద్యకు ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఎన్ని అవకాశాలు, పథకాలు కల్పించినా ప్రజల నుంచి బాలికా విద్యకు, ఉన్నతికి ప్రోత్సహం ఉండాలన్నారు. రాష్ట్రపతి, కేంద్ర ఆర్థిక మంత్రి, ఐఏఎస్ లు,



ఐపీఎస్ లుగా ఎందరో మహిళలు సత్తా చాటుతున్నారన్నారు.

**క్రీడాకారిణులకు సన్మానం :** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ లో సత్తా చాటుతున్న క్రీడాకారిణులను మంత్రి సవిత సన్మానించారు. ఘట్టమనేని సాయిరేవతి, చంద్రిక, ఎస్కే సాదియం అల్మాస్ ను మంత్రి ఘనంగా సత్కరించారు. ముగ్గురు గర్భిణులకు కూడా శ్రీమంతం నిర్వహించి, నూతన వస్త్రాలు, పండ్లు, స్వీట్లు అందజేశారు. గురుకులాల కార్యదర్శి మాధవీలత మాట్లాడుతూ, పిల్లల పెంపకంలో వివక్ష చూపొద్దన్నారు. అంతకుముందు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలి జయశ్రీ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా వావిలాల సరళాదేవి...మంత్రి సవిత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. వారికి మంత్రి సహా పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, సభ్యులు కుమ్మరి క్రాంతి కుమార్, తిరువీధుల కిరణ్, పాలేపల్లి మహేష్, స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ బడ్జెట్

**● మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కంకణం ● సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనార్టీల అభ్యున్నతికి కృషి ● విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి :- పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని గొట్టిపాటి యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన రంజాన్ జేబు క్యాలెండర్ ను ఆదివారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాసాలు,పవిత్ర ఖురాన్ పఠనం,త్రావీ నమాజ్ భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్న ముస్లిం సోదర,సోదరీమణులకు ప్రతి ఒక్కరికీ అల్లా దయతో అంతా మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో మైనార్టీలకు అడుగడుగునా మోసమే ఎదురైందని, మైనార్టీ వర్గాలను మభ్యపెట్టి అప్పటి ప్రభుత్వం సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు నేతృాఎత్వంలో ఇటీవలే ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ రూ. 5434 కోట్లు మొత్తాన్ని ప్రకటించడంతో మైనార్టీల ముఖాల్లో మళ్ళీ చిరునవ్వు చిగురిస్తుందని అన్నారు.

**అదనంగా రూ.1058 కోట్లు**

ఋమైనార్టీల అభివృాఎద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణ బద్ధంగా కృాఎషి చేస్తున్నదని,2024-2025 బడ్జెట్లో రూ. 4376 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత 2025-2026 బడ్జెట్లో అదనంగా రూ. 1058 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఋమైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనార్టీలు లబ్ధి పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ.2512 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024-2025 బడ్జెట్ లో మైనారిటీ సబ్ ప్లాన్ అమలకు రూ. 1568 కోట్లు కేటాయించడం జరిగిందని, ప్రస్తుత బడ్జెట్లో అదనంగా రూ. 944 కోట్లు బడ్జెట్ కేటాయించడం మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టం అవుతుందని తెలిపారు.

**నిలిపివేసిన పథకాల పునరుద్ధరణ**

ఋ2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు.ఋవైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరంకు రూ.45 కోట్లు చెల్లింపులు కూడా చేశామని మంత్రి పేర్కొన్నారు.

# హైదరాబాద్- శ్రీశైలానికి భూగర్భ మార్గం

**● ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ● 30 అడుగుల లోతు, 63 కి.మీ. పొడవులో ఏర్పాటు ● పూర్తయిన అధ్యయనం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణ ప్రతిపాదనలో మరో కీలక అంశం తెరపైకి వచ్చింది, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పరిష్కారం అవుతుందని ఇప్పటివరకు భావించారు. ఈ మార్గంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వులో దీని నిర్మాణానికి కొద్ది నెల క్రితం అధ్యయనం కూడా జరిగింది, 30 అడుగుల లోతులో 62.5 కిలోమీటర్ల మేర నిర్మించేలా ఎలైన్మెంట్ లోను రూపొందించారు. హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి ఒకటి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. రాయలసీమ ప్రాంతాలకు వెళ్లేవారు చాలామంది ఈ రహదారి ద్వారానే ప్రయాణిస్తుం టారు. అయితే, పెరుగు తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు తద్వారా వాహనదారుల ఇబ్బం దులను తొలగించేందుకు ఈ జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రెడీ అయింది, ఇందుకోసం కొద్ది నెలల క్రితం అధ్యయనం కూడా చేశారు. తాజాగా.. ఎలివే టెడ్ కారిడార్ కాకుండా భూగర్భం గుండా రహదారి నిర్మించే అవకాశాన్ని పరిశీ లిస్తున్నట్లు సమాచారం. అమ్రాబాద్ టైగర్ రిజర్వు పారెస్టులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతుల తోపాటు ఎన్టీసీఏ,జాతీయ పులుల సంరక్షణ మండలి అనుమతులు కూడా అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రాత్ర 9 నుంచి ఉదయం 6గంటల వరకు రాకపో కలకు నిషేధం ఉంది. పెద్ద పులులు, ఇతర వన్యప్రా ణుల సంచారం రాత్రవేళ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అయితే, తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వన్య ప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మార్గంమధ్యలో ఫర్హాబాద్ గేటు వద్ద ఇరువైపులా ర్యాంపుల నిర్మాణానికి జాతీయ ఉపరితల రవాణాశాఖ అధికారులు ప్రతిపాదించగా అటవీశాఖ తిరస్కరించింది. మార్గం మధ్యలో ఎక్కడా ర్యాం పులు ఉండొద్దని స్పష్టం చేసింది. అటవీశాఖ అనుమతులు రావడం కష్టంగా మార దంతో హైదరాబాద్ శ్రీశైలం రహదారి విస్తరణకు ఎలివేటెడ్ కారిడార్ కు బదులుగా భూగర్భ మార్గం పై కేంద్రం దృాఎష్టిసారించింది. భూగర్భ రహదారి నిర్మిస్తే అటవీ, ఎన్టీసీఏ అనుమ తుల సమస్య ఉండదు. ఈ నేప థ్యంలోనే ఈ ప్రతిపా దనపై కేంద్రం ఆలోచన చేస్తోంది. ఈ మేరకు అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. కొద్దివారాల్లో



అధ్యయనం ప్రక్రియను మొదలుపెట్టే అవకాశం ఉంది.

## నారా లోకేష్ 10న పుట్టపర్తి పర్యటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర మానవ వనరుల అభివృాఎద్ధి శాఖ మరియు ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఈనెల 10వ తేదీన పుట్టపర్తి జిల్లాలో పలు అభివృాఎద్ధి కార్యక్ర మాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకటనలోని సారాంశం క్రింది విధంగా ఉన్నది. సోమవారం రాష్ట్ర మానవ వనరుల అభివృాఎద్ధి మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు సోమవారం మధ్యాహ్నం విజయవాడలోని ఉండవల్లి నివాసం నుండి 3.15 బయలుదేరి సాయంత్రం 4.15 నిమిషాలకు విజయవాడ విమానాశ్రయం చేరుకుంటారు అక్కడినుంచి విమానాశ్రయంలో బయలుదేరి పుట్టపర్తి విమానాశ్రయానికి సాయంత్రం 5 గంటలకు చేరుకుంటారు. పుట్టపర్తి విమానాశ్రయం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి సాయంత్రం 6.15 నిమిషాలకు కదిరి చేరుకుంటారు, శ్రీ ఖాద్రి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వం తరవున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు, కళ్యాణ ఉత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు మంత్రివర్యులు రిజర్వుడుగా ఉంటారు, అనంతరం రాత్రి సమయంలో కదిరి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి కడప విమానాశ్రయం చేరుకుంటారు. రాత్రి 11 గంటలకు చేరుకుంటారు అక్కడి నుంచి విజయవాడకు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్తారు.

## మహిళలు ఎప్పుడూ మహారాణులే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమాజంలో మహిళలు ఎప్పుడూ మహారాణులు గానే నిలుస్తారని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు.ఆదివారం ఏపీ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాని హోం మంత్రి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి అనిత మాట్లాడుతూ మహిళలు ఎప్పుడు మహా రాణునులుగా నిలుస్తారన్నారు. కన్న తల్లిదండ్రులు కూడా పిల్లలను చూసుకోలేని ఈ పరిస్థితుల్లో వృాఎత్తి బాధ్యతగా ఆసుపత్రికి వచ్చిన రోగులను అమ్మలా, కంటికి రెప్పగా చూసుకునే గొప్ప మహోన్నత వ్యక్తులు నర్సింగ్ సిబ్బందని వారి సేవలను కొనియాడారు. వారు అమ్మలా అందించే సేవలు రోగికి ఎంతో మేలు చేకూరుతాయన్నారు. మహిళల లేకపోతే సమాజంలో పురుషుల పాత్ర ఏమాత్రం లేదని, ఆమె సేవలను ఒక్కరోజు మాత్రమే కాకుండా నిరంతరం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. యంత్రంలా పనిచేస్తూ ఎటువంటి జీతాన్ని ఆశించకుండా తల్లిలా పని చేస్తుందని మహిళల సేవలను ప్రశంసించారు. గతంలో మహిళల సాధికారత, ఓటు హక్కుల కోసం కూడా పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేడు దేశ,రాష్ట్ర జనాభాలో పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. నేడు ప్రభుత్వాలు కూడా మేనిఫెస్టోలు తయారు చేసే సమయంలో మహిళలకు తొలి ప్రాధాన్యత ఇచ్చే అంశాలను పొందుపరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి పిల్లలను బాధ్యతగా, భద్రతగా పెంచాలన్నారు. ఓవైపు ఇంటిని,మరోవైపు ఉద్యోగ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న మహిళలను చూసి నేటి తరంలో ప్రతి ఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కోరారు. తమ తమ వృాఎత్తుల్లో మహిళలు ధైర్యంగా ఉండాలన్నారు. నర్సింగ్ అసోసియేషన్ సంబంధించిన వివిధ అంశాలపై సీఎం చంద్రబాబుతో మాట్లాడి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డ్లో కూడా సీసీ కెమెరాలు ఉండేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆస్పత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. మహిళలకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ప్రవేశపెట్టిందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కూడా మహిళల రక్షణకై అంతర్గత కమిటీలు నియమించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం పురస్కరించుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా పలు ఆసుపత్రిలకు చెందిన రోగులకు ఉత్తమ సేవల అందజేసిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులను హోం మంత్రి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

## తప్పు చేస్తే సొంతవారైనా వదిలేదిలేదు



అమరావతి: ప్రత్తిపాడు జనసేన ఇన్‌చార్జ్‌పై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి వైద్యురాలిపై వరుపుల తమ్మయ్య తీరు వ్యవహరించిన తీరుపై అసహనం వ్యక్తం చేశారు. చట్టప్రకారం ముందుకు వెళ్లాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన ఇన్ ఛార్జి వైద్యురాలిపై వ్యవహరించిన అంశం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**నివేదిక కోరిన పవన్ కళ్యాణ్**

విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ వెంటనే దీనిపై స్పందించారు. అయితే వరుపుల తమ్మయ్య వ్యవహరించిన తీరును పవన్ కల్యాణ్ తీవ్రంగా తప్పుపట్టారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు జనసేన కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్‌కు పవన్ కల్యాణ్ ఆదేశించారు. తప్పుఉంటే చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యావాప్తికి ప్రభుత్వ కళాశాలలు అవసరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి ప్రభుత్వ కళాశాలలు అవసరమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇవాళ(ఆదివారం) రేపల్లెలో ప్రభుత్వ నూతన పాలిటెక్నిక్ కళాశాల భవనాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈ పాలిటెక్నిక్ కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని మాటిచ్చారు. అవసరమైతే సీఎస్ఆర్ నిధులు తీసుకొచ్చి పాలిటెక్నిక్ కళాశాలను అభివృాఎద్ధి చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయి నుంచి విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రతి క్లాసుకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సైతం మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సమన్వయం కోసం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారని చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం బుక్స్, దుస్తులు, షూస్, బ్యాగులు అన్నీ ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. జీవితంలో కీలక దశలో ఉన్న పాలిటెక్నిట్ విద్యార్థులు ఇప్పుడే తమ జీవితానికంటూ లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని సూచించారు.

## 24 నుంచి వేసవి సెలవులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో ఎండ తీవ్రత పెరుగుతోంది. పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. ఎండలు అప్పుడే రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయి. దీంతో.. పరీక్షలు పూర్తవుతేనే ఈ సారి వేసవి సెలవులు ప్రకటించాలని డిసైడ్ అయ్యారు. ఈ వేసవి లో విద్యార్థులకు 45 రోజుల పాటు వేసవి సెలవులు రానున్నాయి. ఈ మేరకు విద్యా శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పాఠశాలల నిర్వహణ.. పరీక్షల పైన విద్యా శాఖ అధికారులు అప్రమత్తం అవుతున్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒంటిపూట బడులు అమలు చేయనున్నారు.

## మహిళా జర్నలిస్టులకు అక్రిడేషన్‌లలో తగిన ప్రాధాన్యత ఉంటుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:మహిళా సాధికారిత కోసం తెలంగాణ ముఖ్యమంత్రి, అంతర్ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కొత్త పథకాలు రూపొందిస్తున్నట్లు, మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లడానికి సముచిత స్థానం కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ హరీష్ అన్నారు. ఆదివారంనాడు నాంపల్లి, చాపెల్ రోడ్డు, తెలంగాణ మీడియా అకాడమి భవనం లో మహిళా జర్నలిస్టుల కోసం నిర్వహించిన ఆన్లైన్ జర్నలిజం – మహిళా జర్నలిస్టుల సాధికారిత ఒక్క రోజు శిక్షణా తరగతులకు ఆయన గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, మీడియా అకాడమీ ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పడిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ అధ్యయన కమిటీ మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సిఫారసులు చేశారని, దీని వలన మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని ఆశిస్తున్నానన్నారు.

మహిళా జర్నలిస్టులు జర్నలిజం వృాఎత్తిలోనే కాక అన్ని రంగాలలో రాణించాలని, దీనికి ప్రముఖ మహిళా సైంటిస్టు మేరీ క్యూరీ ఫిజిక్స్, కెమిస్ట్రీ రెండు విభాగాలలో నోబెల్ బహుమతి పొందిన మొదటి మహిళను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ తరగతులు జరిగాయి. ఆన్లైన్ జర్నలిజం మెళుకువలు సోషల్ మీడియా ప్రణాళికా అనే అంశం పై ఐ.ఎస్.బి. డేటా సైన్స్ కళాశాల ప్రొఫెసర్ మధు విశ్వనాథం, వార్తల మూలం విషయ పరిజ్ఞానం అనే అంశం పై కృాఎత్రిమ మేధస్సు నిపుణులు రాకేశ్ దుబ్బుడు, ఆన్లైన్ జర్నలిజం, నావిగేషన్, విశ్వసనీయత, కృాఎత్రిమ మేధస్సు అనే అంశం పై హైదరాబాద్ యూనివర్సిటీ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాధవి రవి కుమార్, ఫేక్ న్యూస్ గంధరగోళ పరిచే వార్తలు అనే అంశం పై ఐ.ఎస్.బి. డేటా సైన్స్ కళాశాల అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ శృాఎతి మంత్రి ప్రసంగించారు. రాష్ట్రం లోని పలు జిల్లాలు, హైదరాబాద్ నగరం నుండి మొత్తం 50 మంది మహిళా జర్నలిస్ట్ లు శిక్షణా తరగతులకు హాజరయ్యారు. హాజరైన జర్నలిస్టులకు వృాఎత్తి పరంగా ఉపయోగ పడే అంశాల పై 10 పుస్తకాలు, సర్టిఫికెట్లు అకాడమీ అందచేసింది. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వేంకటేశ్వర రావు, మహిళా జర్నలిస్టుల సమన్వయ కర్త రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

- నేతన్నలకు 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు
- మార్కండేయ భవన నిర్మాణానికి రూ. కోటి
- కులగణనపై ప్రభుత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారు
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన 8వ పద్మశాలీ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర. తెలంగాణ ఉద్యమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో త్యాగాలు చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం నీడ లేని వాళ్లకు తన ఇల్లును ఇచ్చారు కొండా లక్ష్మణ్ బాపూజీ. నీడనిచ్చిన ఆయనను తెలంగాణ వచ్చిన తర్వాత నిలువనీడ లేకుండా చేశారు కొందరు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం కనీసం చూసేందుకు కూడా వెళ్లలేదు. టెక్స్టైల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాం. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా పెడతాం.' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో జరిగిన 8వ పద్మశాలీల మహాసభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి హాజరయ్యారు. అనంతరం ఆయన సభలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి ప్రధాని మోదీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతల భయపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ ముందుకు రావట్లేదని అసహనం వ్యక్తం చేశారు. కులగణన నచ్చనివారు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 1939లో జరిగిన కులగణన ఇప్పటివరకు మళ్లీ జరగలేదన్నారు. మండల్ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో బలహీన వర్గాల కష్టాలను రాహుల్ గాంధీ చూశారని తెలిపారు. కులగణన చేసి జనాభా దామాషాలో బీసీలకు న్యాయం చేయాలనేది రాహుల్ గాంధీ ఆశయమని చెప్పారు. లక్ష మంది ఎన్యుమరేటర్లను నియమించి పకడ్బందీగా కులగణన



నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సోలాపూర్లో మార్కండేయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ రూ.కోటి ఇస్తోందని, అలాగే పద్మశాలి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. రైతన్నలకు ఇస్తున్న ప్రాధాన్యతను నేతన్నలకు కూడా ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తనను ఆశీర్వదించిన కుటుంబాలకు ఏదైనా చేయాలనే తపనతో ఉన్నానన్నారు. తనను గుండెల్లో పెట్టుకుంటున్న మీ రుణం తీర్చుకుంటానని సీఎం మాటిచ్చారు. నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసిన అప్రతిష్ట ఉండొద్దని భావించానన్నారు. మహిళా సంఘాల్లోని వారికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లను రాష్ట్ర నేతన్నలకు ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాములమ్మకు భలే ఛాన్స్..

- ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్ శంకర్ నాయక్
- పేర్లు ఖరారు చేసిన కాంగ్రెస్ అధిష్టానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఏఐసీసీ ప్రకటించింది. ముఖ్యంగా విజయశాంతి పేరును ఖరారు చేయడం ఆసక్తికరంగా మారింది.

విజయశాంతి పేరు పరిగణనలో ఉన్నట్టు ఇప్పటివరకు వార్తలు కూడా రాలేదు. ఊహించని పేరు తెర పైకి రావడంతో చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. సోమవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అలాగే ఒక సీటును సీపీఐకి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం నిర్ణయించుకుంది.

### మహిళల రాజకీయ చైతన్యానికి జనసేన శ్రీకారం

# వీర మహిళలకు ఘనసత్కారం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహిళలకు రాజకీయంగా ప్రోత్సహించేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగ కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగ వీర మహిళలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు, టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక ప్రత్యేక అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, దామోదర్ రెడ్డి ,సంపత్ నాయక్, వీర మహిళ శిరీష , హైకోర్టు అడ్వకేట్ యామిని చంద్రిక విచ్చేసి వీర మహిళలను శాలువాలతో సత్కరించి బహుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ , మహేందర్ రెడ్డి ఇరువురు యావత్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో వీర మహిళలందరూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ప్రశ్నించాలని, ప్రజలకుఎల్లవేళలు అండగా నిలవాలని , ఆధునిక యుగంలో మహిళలు పురుషునిపై ఆధారపడే అవసరం లేకుండ ముందుకు సాగుతున్నారని, ప్రతి అంశంలోను ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని, పిల్లలను పెంచడంలోను, కుటుంబం నిర్మించడంలో ను , పెద్దల బాగోగులు చూసుకోవడంలోను పాత్ర పోషిస్తు న్నారని, మహిళా శక్తి అసాధారణమైనదని ఆమె ఎక్కడ పని చేసినా ఆ ప్రదేశము భోగభాగ్యాలతో వర్ధిల్లుతుందని , మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాలలో తగిన అవకాశాలు ఇవ్వాలని మహిళా దినోత్సవ సందర్భంగా భారతదేశ మరియు రాష్ట్రల ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి ,ముంతాజ్, స్వప్న, శిరీష, వెంకట లక్ష్మి, మల్లేశ్వరి ,ద్రాక్షయని, పుష్పలత వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

- కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఆదివారం రాత్ర మంత్రి తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించా లి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలి.



ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. వచ్చే వేసవిని దృాఎష్టిలో పెట్టుకొని సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డు కు భూసేకరణ ను వేగవతం చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

# చేనేత కార్మికులకు శుభవార్త

- లక్ష లోపు ఉన్న చేనేత రుణాలను మాఫీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- రూ. 33 కోట్లు మంజూరి చేసిన ప్రభుత్వం: మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేనేత కార్మికులకు లక్షలోపు ఉన్న రుణాలను మాఫీ చేస్తు ప్రభుత్వ ఉత్తర్వు నెం. 56 ను ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. ఇందుకోసం రూ. 33 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చిన్నచూపుకు గురైన చేనేత రంగాన్ని సంవత్సరం కాలంలో మా ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టేందుకు అనేక విధానపరమైన నిర్ణయాలు తీసుకొన్నామని మంత్రి తెలిపారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ శాఖలు / సంస్థలు / సమాఖ్యలు నుండి బట్టలు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు నుండి కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకొన్నామన్నారు.

దీనివలన నేతన్నలకు నిరంతర ఉపాధి కలగడమే కాకుండా, వారి జీవనోపాధి మెరుగుపడటానికి, అలాగే చేనేత పరిశ్రమ అభివృాఎద్ధికి దోహదం చేస్తుందన్నారు. చేనేత రంగంలో వస్తున్న నూతన టెక్నాలజీ మరియు మన స్కిల్స్ ను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకునేవిధంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఐఐహెచ్‌టీ స్థాపించుకొన్నా మన్నారు. ఇందులో ప్రతి సంవత్సరం 60 మంది విద్యార్థులకు మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సు డి హెచ్ టి టి అందించబడుతుందని మంత్రి పేర్కొన్నారు.

పవర్లూమ్ ఆసామీల దీర్ఘకాలిక డిమాండ్ను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వారా వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో యార్న్ డిపో స్థాపించుకొన్నామని, ఇందుకోసం రూ.50 కోట్ల కార్పస్ ఫండ్ మంజూరు చేసామని అన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ చేనేత అభయహస్త పథకం ను కూడా అమలుచేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారని, 2024–25 సంవత్సరానికి గాను ప్రభుత్వం రూ.168.00 కోట్ల నిధులతో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. నేతన్న చేయూత పథకం ద్వారా రూ.290.09 కోట్లు విడుదల చేసి, 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చామని, కు రూ.494.48 కోట్లు విడుదల చేసి, చేనేత సహకార సంఘాలు, ఎస్ఎస్ఐ, మాక్స్ సంస్థలకు పెండింగ్ చెల్లింపులు చేశామన్నారు.

నేతన్న బీమా పథకం కింద పది లక్షల రూపాయల బీమా కల్పిస్తూ, వయోపరిమితిని తొలగించి, నేతన్న వృాఎత్తిలో ఉన్నంతకాలం బీమా సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనన్నారు. చేనేత సహకార సంఘాల నుండి స్టాకులను కొనుగోలు చేసి, సంబంధిత చెల్లింపులను సమయానికి విడుదల చేయడం ద్వారా నేతన్నలకు నిరంతర ఉపాధి కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్య రక్షణ అభినందనీయం

- రాందేవ్ రావు అస్పత్రి లో జర్నలిస్టులకు మెగా వైద్య శిబిరం
- పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపిన టియుడబ్ల్యూజె అధ్యక్షులు విరహత్ అలీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; కూకట్ పల్లి లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో విలేకరులకు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పిఏ సి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, బీజేపీ కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలీ, జనసేన కూకట్పల్లి ఇంచార్జి ప్రేమాకుమార్ లు వివిధ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఉరుకులు పరుగులతో ఉండే జర్నలిస్టులు, వారి కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వైద్య పరీక్షలు చేయించడం అభినందనీయమని అన్నారు. రాందేవ్ రావు అస్పత్రి నిర్వాహకులు చేపట్టిన కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. జర్నలిస్టులు సమాజ భద్రత కోసమే పనిచేస్తే విలేకరుల ఆరోగ్యాల కోసమే రాందేవ్ రావు అస్పత్రి విలేకరుల కోసం పాటుపడుతుందన్నారు. క్యాంపు లో జరుగుతున్న పరీక్షల గురించి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ రక్త పరీక్షలు, కిడ్నీ, గుండె, లివర్, షుగర్, ఎముకల పరీక్షలతో పాటు డైబెటిక్ నీరోపతీ, ఫుట్ హెల్త్ కేర్ పొడియటరీ, ఎముకల సాంద్రత, కళ్ల, డెంటల్ పరీక్షలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సుమారు 300 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావ్ పరిశీలించారు. ఈ క్యాంపు లో విక్రందేవ్ రావు, మీరా రావ్ , ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ లు పర్యవేక్షణ చేశారు. శిభిరాన్ని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ క్యాంపు ని పరిశీలించి, ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ క్యాంపుకి మరో ముఖ్య ఆకర్షణ ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ క్యాంపుని పరిశీలించి, ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, జర్నలిస్ట్ లు నవీన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, నాగరాజు, రాహుల్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అమ్మరాదు

- ప్రభుత్వ హాస్టళ్ళు - గురుకులాలు స్వంత భవనాలు నిర్మించాలి
- అద్దె బకాయిలు చెల్లించాలని వేలాది మందితో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వం గచ్చిబౌలి ఇతర స్థలలో భూములు వేలం వేసి అమ్మలని చేస్తుంది. దీనిని గట్టిగా వ్యతిరేకిస్తున్నాం. ఇట్టి స్థలాలు హాస్టళ్ళు గురుకులాలు భవనాలు కట్టడానికి వినియోగించాలని, హాస్టళ్ళ అద్దె బకాయిలను చెల్లించాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ రోజు జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద వేలాది మందితో భారీ ధర్నా జరిపారు. ఈ భారీ ధర్నాలో నీల వెంకటి, మల రామకృాఎష్ణ, జిల్లాపల్లి వంకటేష్, వేముల రామకృాఎష్ణ, జిల్లాపల్లి అంజి, మణికంఠ, అనంతయ్య, మల్లేశ్, పృ ద్వి రాజేందర్, మోదీ రాందేవ్, నిఖిల్, నందా గోపాల్, వీరన్న, రమదేవి, ల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి ఆర్. కృాఎష్ణయ్య ప్రసంగిస్తూ హాస్టళ్ళ నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్షం మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు ప్రజల ఆస్తులు వీటిని ప్రజా అవసరాలకు, పేదల ఇండ్లు కట్టడానికి ప్రభుత్వ ఆఫీసులకు హాస్టళ్ళకు, స్కూల్ కు నిర్మాణానికి ఉపయోగించాలి. అంతే గాని అమ్మడానికి కాదు. ఇప్పుడు అమ్మితే భావితరాలకు ఏమి ఉంటుందని ప్రశించారు. గతంలో కూడా ప్రభుత్వాలు అమ్మడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు మేము గట్టిగా వ్యతిరేకించడంతో అమ్మడాని ఆపేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వ భూమి అమ్మడం ఆపెయాలి. ప్రభుత్వ స్థలాలను వేలం వేయరాదు. ఇది బీసీ కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు తక్షణమే చెల్లించాలని కోరారు. పరీక్షలు సమీపిస్తున్నాయి. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు హాల్ టికెట్లు ఇవ్వరు– పరీక్షలు రాయనివ్వరు. చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తి అయిన



విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఉన్నత కోర్సులలో సీట్లు వచ్చిన చదవలేక పోతున్నారు. అలాగే ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. విదేశీ విద్యకు పోలేక పోతున్నారు. ఫీజులు కట్టే సోమత లేని వారు. ఈ స్కీం యున్నదని చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇచ్చి బడ్జెటు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు దశలలో బడ్జెట్ విడుదల చేయాలని కృాఎష్ణయ్య సూచించారు.

# తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చింది?

- కాంగ్రెస్ ఎంపీ ఓపెన్ ఛాలెంజ్
- ఎంపీ బలరాం నాయక్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వంపై మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ అభివృాఎద్ధి కోసం నిన్నటి సమావేశానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని.. కలిసి డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది జీరో అని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ విమర్శించారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్లోని మినిస్టర్ క్వార్టర్స్లో ఎంపీ బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకావాలని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలకు ఫోన్లు చేసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాచారం ఇచ్చారని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తూతూ మంత్రంగా చెప్పారని అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదే పదే ఢిల్లీకి సీఎం రేవంతడ్డి వెళ్తున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. సీఎం, మంత్రులు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ఏ ఏ ప్రాజెక్టులు తెలంగాణకు కావాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలను అడిగారో ఎంపీ బలరాం నాయక్ వివరించారు. తెలంగాణ అభివృాఎద్ధి కోసం నిన్నటి సమావేశానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు రాలేదని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నించారు.

బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని.. కలిసి డ్రామాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నుంచి ఎవరో ఒక్కరూ నిన్న జరిగిన ఎంపీల సమావేశానికి వస్తారని అనుకున్నామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నేతలకు ప్రజల సమస్యలు పట్టవని అన్నారు. కాంగ్రెస్ మీద కుట్రలు చేయడం తప్ప ఆ రెండు పార్టీల నేతలకు వేరే పని లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయింపులు చేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీ బలరాం నాయక్ ఫైర్ అయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి మీద బీజేపీ నేతలు నిందలు వేస్తున్నారని ఎంపీ బలరాం నాయక్ మండిపడ్డారు.

ప్రజా భవన్లో సమావేశం పెడితే.. అధికారులు కూడా వస్తారని చెప్పారు. ప్రజా భవన్ అందరిదీ ఏ పార్టీ ఎంపీలు అయిన రావచ్చని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కడితే కొత్త అప్పులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని ఆగ్రహించారు. తెలంగాణ అభివృాఎద్ధిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటికి కూడా వెళ్లి చర్చిస్తాం.. గతంలో కూడా వెళ్లామని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్లో ఇచ్చింది ఎంత.. తెలంగాణకు ఇచ్చింది ఎంత... బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని ఎంపీ బలరాం నాయక్ సవాల్ విసిరారు. తెలంగాణకు కరెంట్ ఇచ్చే సీలేరు ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్కి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి కేంద్రానికి కడుతున్న టాక్స్ ఎంత.. కేంద్రం తెలంగాణకు ఇస్తుంది ఎంత అని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నల వర్షం కురిపించారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 10 మార్చి 2025
suryaeditpage@gmail.com

# బ్రహ్మ సృష్టి మహిమ



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం|| చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమృతఝరి
పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

బ్రహ్మ సృష్టించడానికి పూనుకోగానే, "నేను" అనే దేహాభిమానం కల మోహం పుట్టింది. భోగాలమీద కోరిక పెరగడంతో "మహామోహం" పుట్టింది. మహామోహానికి ఆటంకం ఏర్పడే సరికి గుడ్డితనం వచ్చింది. అదే "అంధతామిస్రం". శరీరంమీద పుట్టిన మోహం వల్ల ఈ శరీరం నశించి పోతుందనే భయం, అంటే మృత్యు భయం పుట్టింది. ఇది "తామిస్రం". వీటివల్ల మనసు కకావికలై పోయింది. ఇది "సిట్ట విభ్రమం". ఈ అయిదింటికీ "అవిద్యాపంచకం" అని పేరు. ఈ అవిద్యాపంచక మిశ్రమంగా సర్వ భూతాలను పుట్టించడమే తాను చేసిన "మహాపాపం" అని పశ్చాత్తాప పడ్డాడు బ్రహ్మ.

ఈ పశ్చాత్తాపంతో అస లిత బ్రహ్మచారులు, పరమ పవిత్రులైన సనకుడు, సనందుడు, సనత్కుమారుడు, సనత్సుజాతుడు అనే మునులను సృష్టించాడు. వారితో, వారి-వారి అంశలతో ప్రజలను పుట్టించి ప్రపంచాన్ని వృద్ధి చేయమని ఆదేశించాడు. అయితే వారు ఆయన మాటలను అపహాస్యం చేస్తూ ప్రపంచ నిర్మాణానికి వ్యతిరేక వాక్యాలు పలికారు. వెంటనే బ్రహ్మకు పట్టరాని ఆగ్రహం వచ్చింది. బ్రహ్మ కనుబొమ్మల మధ్యనుండి కోపరూపుడై, దేవతలందరకు అగ్రేసరుడైన నీలలోహితుడు బిగ్గరగా ఏడుస్తూ పుట్టాడు. పుట్టగానే ఆయన బ్రహ్మను చూసి తన పేరేమిటని, తన నివాసం ఎక్కడనీ ప్రశ్నించాడు.

అతడు పుట్టుతూనే ఏడుస్తూ పుట్టాడు కాబట్టి అతడి పేరు "రుద్రుడు" అనీ, సూర్యుడు, చంద్రుడు, అగ్ని, ఆకాశం, వాయువు, జలం, భూమి, ప్రాణం, తపస్సు, హృదయం, ఇంద్రియాలు అనే పదకొండు ఆయన నివాసస్థానాలని చెప్పాడు. అలాగే, ఆయనకు మన్యువు, మనువు, మహాకాలుడు, మహత్, శివుడు, ఋతధ్వజుడు, ఉరురేతస్కుడు, భవుడు, కాలుడు, వామదేవుడు, ధృతవ్రతుడు అనే పదకొండు పేర్లుంటాయని చెప్పాడు. ధీ, వృత్తి, ఉశన, ఉమ, నియుత్, సర్పిః, ఇల, అంబిక, ఇరావది, సుధ, దీక్ష అనే పదకొండు మంది ఆయన భార్యలని కూడా చెప్పాడు. ప్రజలను సృష్టించమన్న బ్రహ్మ ఆదేశం మేరకు రుద్రుడు బలంలోను, రూపంలోను, స్వభావంలోను తనతో సమానమైన ప్రజలను కల్పించాడు.

రుద్రుడు కల్పించిన ఆ రుద్రగణం ఈ విశ్వాన్నంతటినీ అనాయాసంగా మింగేసింది. ఆ ఉపద్రవ శాంతి కోసం రుద్రగణాలను బ్రహ్మ పిలిచి, తపస్సు చేసుకోవడానికి వెళ్లారు. అప్పుడు బ్రహ్మ జనులందరికీ శరణ్యులు, బుద్ధిమంతులలో శ్రేష్ఠులు అయిన వారిని సృష్టించాడు. బ్రహ్మతో సమానమైన ప్రభావం కల పదిమంది కొడుకులు పుట్టారు. ఆ పదిమంది ఎవరంటే: బ్రహ్మ బొటన వేలు నుండి దక్షుడు, తొడ నుండి నారదుడు, నాభి నుండి పులహుడు, చెవుల నుండి పులస్త్యుడు, చర్మం నుండి భృగువు, చేతి నుండి క్రతువు, ముఖం నుండి అంగిరసుడు, ప్రాణం నుండి వశిష్టుడు, మనస్సు నుండి మరీచి, కన్నుల నుండి అత్రి ఆవిర్భవించారు. ఇంకా కుడివైపు స్తనం నుండి ధర్మం, వెన్ను నుండి విశ్వభయంకరమైన మృత్యువు, అధర్మం, ఆత్మా నుండి కాముడు జన్మించారు.

బ్రహ్మ దేవుడి కనుబొమ్మల నుండి క్రోధం, పెదవుల నుండి లోభం, ముఖం నుండి వాణి, పురుషాంగం నుండి సముద్రాలు, అపానం నుండి పాపాలకు స్థానమైన నిరృతి, నీడ నుండి దేవహూతి, ఆమె భర్త అయిన కర్దముడు పుట్టారు. తన దేహం నుండి పుట్టిన భారతిని చూసి ఆమె అందానికి మోహావేశుడయ్యాడు. ఆమె కన్నకూతురనే విషయం పక్కకు పెట్టి ఆమె వెంట పడ్డ బ్రహ్మను చూసి మునులు వారించారు. కన్నకూతురునే కామించావని నిందించరా అని ప్రశ్నించారు. బ్రహ్మ సిగ్గుతో తల వంచుకుని తన దేహాన్ని విడిచి పెట్టాడు. ఆ తరువాత ధైర్యాన్ని కోల్పోకుండా ఇంకొక దేహాన్ని ధరించాడు. కాని సృష్టికి పూర్వం తన దగ్గర వున్న సృజన శక్తి, నేర్పు ఇప్పుడు లేకపోవడంతో ఆత్మలో విచారించసాగాడు. అలా వుండగానే ఆయన నాలుగు ముఖాల నుండి ధర్మ స్వరూపమైన నాలుగు వేదాలు పుట్టాయి. యజ్ఞాలు, పుణ్యకర్మలు, తంత్రాలు, ప్రవర్తన, ఆశ్రయాలు మొదలైనవన్నీ ఆయన నాలుగు ముఖాల నుండి పుట్టాయి.

బ్రహ్మ తూర్పు ముఖం నుండి ఋగ్వేదం, దక్షిణ ముఖం నుండి యజుర్వేదం, పశ్చిమ ముఖం నుండి సామవేదం, ఉత్తర ముఖం నుండి అధర్వ వేదం ఆవిర్భవించాయి. ఉపవేదాలలో ఆయుర్వేదం తూర్పు ముఖం నుండి, ధనుర్వేదం దక్షిణ ముఖం నుండి, గాంధర్వ వేదం పశ్చిమ ముఖం నుండి, శిల్పవేదం ఉత్తర ముఖం నుండి ఉత్పన్నమయ్యాయి. పంచమ వేదమైన ఇతిహాస పురాణ సముచ్చయం బ్రహ్మదేవుడి అన్ని ముఖాల నుండి ఆవిర్భవించింది. కర్మ తంత్రాలైన షోడశి-ఉక్థ్యం, చాయణం-అగ్నిష్టోమం, ఆప్తోర్యామం-అతిరాత్రం, వాజపేయం-గోసవం అనే నాలుగు జంటలు, ధర్మ పాదాలైన విద్య, ధనం, దానం, తపస్సు అనేవి క్రమంగా విధాత నాలుగు ముఖాల నుండి పుట్టాయి. బ్రహ్మచర్యం, గార్హస్త్యం, వానప్రస్తం, సన్యాసం అనే ఆశ్రమ చతుష్టయం కూడా చతుర్ముఖుడి నాలుగు ముఖాల నుండి జనించాయి. అన్వీక్షకి, త్రయి, వార్తా, దండనీతి అనే నాలుగు న్యాయ విద్యలు బ్రహ్మదేవుడి నాలుగు ముఖాల నుండి పుట్టాయి. "భూః , భువః, సువః" అనే వ్యాహృతులు బ్రహ్మ ముఖాల నుండి ఉదయించాయి. అతడి హృదయంలోని ఆకాశం నుండి ఓంకారం పుట్టింది. రామాల నుండి ఉ



ష్ణిక్ ఛందస్సు, చర్మం నుండి గాయత్రి ఛందస్సు, మాంసం నుండి త్రిష్టుప్ ఛందస్సు, స్నాయువు వల్ల అనుష్టుప్ ఛందస్సు, ఎముక నుండి జగతీ ఛందస్సు, మజ్జవల్ల పంక్తి ఛందస్సు, ప్రాణం వల్ల బృహతీ ఛందస్సు పుట్టాయి.

హల్లులో 'క' వర్గం మొదలు 'ప' వర్గం వరకు అయిదు వర్గాలతో స్పర్శాత్మకుడైన జీవుడు, అకారాది అచ్చులతో స్వరాత్మకమైన దేహం, 'శ, ష, స, హ,' లతో ఊష్మవర్ణాత్మకాలైన ఇంద్రియాలు ఏర్పడ్డాయి. 'య, ర, ల, వ' అనే అంతస్థాలుబీ షడ్జం, ఋషభం, గాంధారం, మాధ్యమం, పంచమం, ధైవతం, నిషాదం అనే సప్త స్వరాలు, ఆత్మా బలమైన శబ్ద బ్రహ్మం ఇవన్నీ చతుర్ముఖుడి లీలా విశేషాల వల్ల పుట్టాయి.పరమేశ్వరుడికి వ్యక్తం, అవ్యక్తం అనే రెండు రూపాలున్నాయి. వ్యక్తరూపం 'వైఖరీవాక్కు'. అలాగే 'పర', 'పశ్యంతి', 'మధ్యమ' అనే వాక్కులు అవ్యక్త రూపం. ఈ వ్యక్తావ్యక్త రూపాలు రెండింటికీ ప్రణవమే ఆత్మ. భగవంతుడు అవ్యక్తాత్ముడు కావడం వల్ల పరిపూర్ణుడు. వ్యక్తాత్ముడు కావడం వల్ల ఇంద్రాది శక్తి సంయుక్తుడై కనిపిస్తాడు.

ఋషుల సంతానం సవిస్తారమై వృద్ధి కాలేదని తలచాడు బ్రహ్మ. ఆయన తన మొదటి శరీరాన్ని వదలుకున్నాడు. నిషిద్ధంకాని కామం మీద ఆసక్తికల మరొక దేహాన్ని ధరించాడు. నిత్యం ప్రజాసృష్టి చేయడం మీద ఆసక్తి కనపర్చాడు. అయినా ప్రజాభివృద్ధి జరగలేదు. కారణం తెలియక ఆశ్చర్య పడ్డాడు. అదెలా వృద్ధి కావాల్నో అని ఆలోచించాడు. దీనికి దైవానుకూలం అవసరం అనుకుంటూ దైవాన్ని స్మరించాడు. వెంటనే బ్రహ్మదేవుడి దేహం రెండు భాగాలయింది. అందులో ఒకటి "స్వరాట్టు" అయిన "స్వాయంభువ మనువు" గా, మరొకటి అతడి భార్య "శతరూప" అనే అంగనగా రూపొందాయి. ఆది మిధునమైన ఆ దంపతులకు ప్రియవ్రతుడు, ఉత్తానపాదుడు అనే ఇద్దరు పుత్రులు, ఆకూతి, దేవహూతి, ప్రసూతి అనే ముగ్గురు పుత్రికలు కలిగారు. వారిలో ఆకూతిని రుచి ప్రజాపతికి, దేవహూతిని కర్దమ ప్రజాపతికి, ప్రసూతిని దక్ష ప్రజాపతికి ఇచ్చి వివాహం చేశారు. ఈ దంపతులవల్ల కలిగిన అనంత ప్రజాసంతతుల వల్ల జగత్తంతా నిండి నిభిడీకృతమైంది.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)

## భగవద్గీత (బ్రతుకు రాత)..!



బ్రతుకు భారమై
వర్తమానము మాయై
భవిష్యత్ గందరగోళమై
జ్ఞాపకాలన్నీ గాయాలై
నీ గమ్యానికి గమనం
కనుమరుగైనప్పుడు...!
మార్పు అనివార్యం
సత్యమే సమస్తం
బంధాలన్నీ తాత్కాలికం
పరిణామం ప్రకృతి ధర్మము
జనన,మరణాలు మన రహస్యాలని
అర్థం చేసుకుంటూ అడుగేయాలని..
జీవిత సమరంలో నీ పోరాటమే
నీకు స్ఫూర్తి తార అనేలా...
నిన్ను నువ్వు విశ్లేషించుకునేలా
నిన్ను నువ్వే ఆవిష్కరించుకునేలా
నీలో నువ్వే అన్వేషించుకునేలా..
చావు పాఠం లో పద్యంలా కాకుండా
బ్రతకడంలోని మాధుర్యం తెలిపేలా
నిన్ను నడిపించేది..!
నీలా నిన్ను నిర్మించేది..!
అభినవ అర్జునుడి లా
నిన్ను సృష్టించేది..భగవద్గీత..!

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

## ఏవూరు వెళదాం?



ఎడ్ల బండెక్కి
ఏవూరు వెళదాం?
ఎడ్లబండెక్కి
ఏలూరు వెళదాం
జట్కా బండెక్కి
ఏవూరు వెళదాం?
జట్కా బండెక్కి
జైపూర్ వెళదాం
గుర్రమెక్కి
ఏవూరు వెళదాం?
గుర్రమెక్కి
గూడూరు వెళదాం
సైకిలెక్కి
ఏవూరు వెళదాం
సైకిలెక్కి
సిలోన్ వెళదాం
రిక్షా ఎక్కి
ఏవూరు వెళదాం
రిక్షా ఎక్కి
రష్యా వెళదాం
ఆటో ఎక్కి
ఏవూరు వెళదాం
ఆటో ఎక్కి
అమెరికా వెళదాం
కారు ఎక్కి
ఏవూరు వెళదాం
కారు ఎక్కి
కెనడా వెళదాం
లారీ ఎక్కి
ఏవూరు వెళదాం
లారీ ఎక్కి
లాస్ ఎంజిల్స్ వెళదాం
బస్సు ఎక్కి
ఏవూరు వెళదాం
బస్సు ఎక్కి
బొంబాయి వెళదాం
పడవ ఎక్కి
ఏవూరు వెళదాం
పడవ ఎక్కి
పానీపట్ వెళదాం
రైలు ఎక్కి
ఏవూరు వెళదాం
రైలు ఎక్కి
రంగూన్ వెళదాం
హెలికాప్టర్ ఎక్కి
ఏవూరు వెళదాం
హెలికాప్టర్ ఎక్కి
హైదరాబాద్ వెళదాం
విమానం ఎక్కి
ఏవూరు వెళదాం
విమానం ఎక్కి
వియత్నాం వెళదాం

రాళ్లబండి సంగం నాయుడు
9490935258

## నేనే త్యాగానికి మారుపేరు



నేనే స్త్రీని
నేనే ఈ లోకం అంతా నిండిపోయాను
నేనే ఈ సృష్టి కి ఆధారం
నేనే వెలుగును
నేనే మాతృమూర్తిని
నేనేఅచంచలమైన శక్తితో ప్రవహించే నదిని
నేనే మహావృక్షం ఇచ్చే చల్లని నీడను
నేనే ఒక అందమైన భావన
నేనే ఒక స్ఫూర్తినిచ్చే కథను
నేనే ఒక శీతల పవనాన్ని
నేనే ఒక మహా ప్రళయాన్ని
నేనే ఒక గొప్ప వ్యక్తిత్వాన్ని
నేనే ఒక ప్రభలభైన జ్వాలను
నేనే లేకపోతే ప్రేమ ఏది
నేనే లేకపోతే మమకారం ఏది
నేనే లేకపోతే సృష్టి ఏది
నేనే లేకపోతే మానవుని ఉనికి ఏది
నేనే లేకపోతే భగవంతుని ప్రతిరూపంఏది
నేనే త్యాగానికి మారుపేరు
నేనే లోకాలకు రక్షణ
నేనే మానవాళికి ప్రేరణ
నేనే చెడును చీల్చి చెడాండేది
నేనే లేకపోతే పురుషుల అస్తిత్వమేది?

అరుణ డేనియల్
9000606889

## లాగి పెట్టి ఒక్కటిస్తే! -శృంగవరపు రచన

(తేజస్వి – హైదరాబాద్)

Society is the result of the incapability of humans to think individually

ఎవరన్నారో తెలియదు కానీ బహు గొప్ప వాక్యం ఇది! మనిషి ఎప్పుడూ ఒకే రకంగా ఉండిపోకుండా, మంచో- చెడో ఎటో వైపుకి తన మనసుని పట్టి లాక్కు పోతూ ఉంటాడంటే దానికి కారణం దాదాపుగా సమాజమే! అది మంచా-చెడా అన్న జడ్జెంట్స్ ఇవ్వగల ప్రతిభాపాటవాలు కూడా సమాజానికి ఎప్పుడూ ఉంది.

**ఒక సామూహిక ఈర్ష్యను....**
**ఒక సామూహిక కాంక్షని ....**
**ఒక సామూహిక ఉన్మాదాన్ని....**
**ఒక సామూహిక ద్వేషాన్ని....**

ఒక వ్యక్తిపై వెళ్ళగక్కే హక్కు సమాజానికి ఎప్పుడూ ఉంది. ఎందుకంటే అది సమాజం, దానికో ముఖం కానీ రూపు కానీ లేదు కాబట్టి అదేం చేసినా దానికి ఆమోదమే తప్ప బహుస్వల్ప వ్యతిరేకతే ఉంటుంది! అందులోనూ నిస్సహాయులను అది చాలా త్వరగానే దాడి చేస్తుంది అంటారు స్కిన్నర్.

Society attacks early, when the individual is help-less. -B.F. Skinner

కానీ ఎప్పుడో అప్పుడు ఎవడో ఒకడు వస్తాడు. ఈ రూపురేఖలు లేని ఈ హింసను చాచి పెట్టి ఒక్కటిచ్చి బదులిస్తాడు. అది చాలా బలంగా, ఎప్పటికీ గుర్తుండిపోయేలా, ఒక అక్షరాయుధంతో!అలా వచ్చాడు జయకాంతన్ 1980 ల్లోనే 'కొన్ని సమయాలలో కొందరు మనుషులు' నవలతో.

అవును, ఆ అమ్మాయి తెలిసి చేసిందో, తెలియక చేసిందో .....
**నీకు ఎందుకోయ్?**
**ఇష్టపడి వెళ్ళిందో ..**
**అమాయ ఽకంగా అవునందో....**
**బలవంతంలో బలహీనమయ్యిందో**
.....
**తెలుసుకుని ఏం చేస్తావోయ్?**
**బుద్ధి తక్కువై ఆ తల్లి ఆ వార్త అందరికీ చెప్పిందే అనుకో ....**
**నువ్వు మాత్రం ఆ వెధవ కన్నా తక్కువ తిన్నావా....**
**నిజం కన్నా దారుణమైన ఊహాల్లోనే ఆమెను బలాత్కరించడం లేదూ!**
**దాన్ని పట్టించుకోకూడదు అని అనుకునేగా.....**
**చదువుకుంది, ఉద్యోగం చేస్తుంది.....**
**'ఆమె పెళ్ళి మీద ఆశలు పెంచుకోకూడదట....**
**ఆ కారే ఆమెకు అత్తిల్లట, ఆ తెలియని మగాడే ఆమెకు మొగుడట!'**
**ఇదంతా ఆమెను బ్రెయిన్ వాష్ చేసి , నువ్వు దక్కించుకోవడానికేగా!**

ఆఫ్టరాల్ ఆ పిల్ల చదువుకోవడానికి దారి చూపిన పాపానికి ఆమె మీద నీకేదో హక్కుందనుకునే నీ లాంటి వెధవల ధర్మపన్నాలన్నీ లోఫర్ ల లాజిక్ లని ఆమెకు తెలియదా!

**ఆమె పేరే గంగ! ఈ నవలకు నాయిక.**
**అసలు ఈ గంగ మంచి పిల్లా? చెడ్డ పిల్లా? అమాయకపు పిల్లా?**
**ఈ పిల్ల గురించి సమాజానికి ఎందుకంత కుతూహలం?**

ఎందుకంటే కాలేజీలో చదువుతున్న సమయంలో ఇష్టమో, అయిష్టమో తెలియనప్పుడే ఆమెకు ఒక షోకిల్లా గాడితో ఒక సాయంత్రపు పురాణం నడిచింది కనుక!

తెలివైన పిల్ల అయితే తల్లి గురించి,అన్న గురించి అర్థం చేసుకుని అది రహస్యంగా ఉంచేది...




ధైర్యం గల పిల్ల అయితే తనను తాను సమర్థిం చుకునేది....
పిచ్చి పిల్ల కాబట్టే గొడ్డు దెబ్బలు తిని ఇంటి అరుగు మీదే తల్లితో నిలిచిపోయింది!

**చదువుకున్నా, ఉద్యోగం చేస్తున్నా....**
**మనుషుల మనస్తత్వాలని అర్థం చేసుకునే నేర్పు ఉన్నా....**

సమాజం అనే పులికి ఎదురు తిరగకుండా దానికి లొంగిపోయే ఉంది ఎంతో కాలం.

కానీ లొంగిపోయిన వారిని ఇం కాస్త లొంగదీసుకోవడంలో ఉండే పైశాచిక దాహానికి అలవాటు పడ్డ దానికి మొదట మెత్తగా బదులి చ్చింది, తర్వాత చాలా గట్టిగానే బదులిచ్చింది!

'కొన్ని సమయాలలో కొందరు మనుషులు' నవలలో గంగ సమాజానికి లొంగిపోయి అడుగులకు మడుగులొత్తుతున్నట్టు కొంతకాలం ఉన్నాబీ అదే సమాజం ఆమెను ఇంకా టార్చర్ చేసి చంపుతూ ఉంటే, ఎదు-రుతిరిగింది. అలా తిరగడం తనకు మంచా? చెడా? అన్నది కాదు ఆమెకు ముఖ్యం,ఆమెకు కావాల్సింది ఏదో ఒక ఆయుధంతో దానికి బదులివ్వ డమే. అందుకే ఈ నవలను **A woman s fight against the society** అనుకోవచ్చు.

ఒక మ్యాట్నీ, ఒక షికారు, కాస్త డబ్బు ఇస్తే అమ్మాయి లు ఒకసారి ఇష్టంగా వస్తారు అనుకునే షోకిల్లా గాడు మంచివాడా? చెడ్డవాడా? అన్నది ప్రశ్న కాదు. వాడికి బలవంతం చేయడం రాదుబీ కానీ ఎటూ తేల్చుకోలేనప్పుడు దాన్ని అంగీకారంగా భావించడమే వాడికి తెలిసింది. అదేదో తప్పు అని వాడు అనుకోలేదు, అనుకోడు! ఎందుకంటే అది వాడికి ఒక రొటీన్ మాత్రమే!

ఈ రెండు పాత్రల గురించి మాత్రమే చెబితే ఇది మామూలు నవలే! కానీ ఈ రెండు పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసి, ఈ షోకిల్లా కన్నా దారుణమైన మర్యాదస్తులైన పురుషుల గురించి, వారి అసభ్య ఆలోచనల గురించి చెబుతూబీ 'గంగ-ప్రభు'మళ్ళీ కలిస్తే ఎలా ఉండొచ్చు? అన్నదాన్ని ఒక్కో పొరగా, వాస్తవానికి దగ్గరగా మలచడం గొప్ప పాత్రచిత్రణకు నిదర్శనం.

స్త్రీ తన శరీరాన్ని పెళ్ళి కోసం, భర్త కోసం ఎలా కండిషనింగ్ చేసుకుంటుందోబీ ఆ కండిషనింగ్ వల్ల ఆమె ఆలోచించే పరిధి ఎక్కడ ఆగిపోతుందో కూడా ఈ నవలలో పరోక్షంగా కనిపిస్తుంది. ఒకడిని చూసి చెడ్డవాడని అనుకోవడం సులభమే! కానీ కాసేపు ఆగి, వాడిని కలిసి ,వాడిని గమనిస్తూ, వాడి గురించి తెలుసుకుంటేనే కదా మన విచక్షణతో ఏదో ఒక అభిప్రాయానికి వస్తాము! అలా కాకుండా ఒక గుంపు దాడి చేస్తున్నట్టు ఒక అపకీర్తి ట్యాగ్ వాడికి పడేసి, దాన్ని ఆమోదం కోసం చుట్టూ ఉన్న అందరికీ పంపిస్తే ఏమవుతుంది? మనిషి నుండి సమాజం కాకుండాబీ సమాజం నుండి వ్యక్తిగత శక్తి సామర్థ్యాలు లేని మనుష లు పుడతారు! ఇది స్త్రీ-పురుషుల సంబంధాలకు మాత్రమే సంబంధించిన నవల కాదుబీ ఇద్దరు వ్యక్తుల 'వ్యక్తిత్వ పరిణామ క్రమం' కూడా!అందులో ఒకరు గంగ, ఇంకొకరు ప్రభు! ఒకరు శిఖరం నుండి లోయకి పడిపోతేబీఇంకొకరు శిఖరం ఎక్కి తమ విజయ జెండాను పాతారు! అందుకే ఈ నవల ప్రత్యేకం!

బహుశా 'స్త్రీ-పురుష' సంబంధాలు, స్త్రీ శీలం వంటివి జడ్జ్ చేసినట్టుబీ ఎంత పెద్ద నేరం కూడా తీర్పుల వెలువరింతకు గురవ్వదు. అందుకే జయకాంత్ ముగింపుతో ఈ జడ్జ్మెంటల్ సమాజాన్ని గంగా లెక్క చేయడం మానేసి, ఎలా భయపెట్టిందో అన్నది సూచిం చాడు! సామూహిక శక్తితో భయపెట్టజూసే సమాజా నికి బీ అప్పుడప్పుడు, ఇలాంటి జలక్ లు అవసరమే మరి!

## మహిళలే మాణిక్యాలు



ఎందులో తక్కువని తోచేయాలి
దేనిలో రానించలేదని మరచిపోవాలి
అమ్మగా సృష్టికి లాలపోసి పెంచావు
మహా శక్తిగా లోకాన్ని పరిపాలించావు
కరుణామూర్తిగా ప్రేమను పంచావు
సహనానికి మారుపేరై నిలబడ్డావు
గుణంలో మేటితనానికి ఆజ్యమైనావు
సుగుణంలో తరతరాలకు వెలుగైనావు
అంతరిక్షాన్ని సైతం అధిరోహించావు
కళా రత్నమై కూచిపూడి నాట్యమైనావు
స్వర వాణిలో సరస్వతి పలుకైనావు
ఆలిగా తోడుగా నీడలా అడుగులేసావు
పురిటి నొప్పుల్ని పుణీతంలా భరించావు
కూతురిలా మమకారమై పూసావు
కోడలిగా నట్టింటిని పావనం చేసావు
పైలెట్ లా మారి ఆకాశాన్ని చుట్టేసావు
యుద్ధభూమిలో శత్రువుల్ని జయించావు
సేవలో మానవత్వాన్ని బ్రతికించావు
రాజ్యాధికార అధిపతివై రాణివైనావు
వీరమాతగా కీర్తికి కిరీటం తొడిగినావు
కవుల చేతి కలంలో వర్ణనై వికసించావు
క్రీడల్లో ఖండాలను దాటెళ్ళిపోయావు
కర్షక లోకంలో మహిళా రైతువైనావు
సాంకేతిక రంగాల్లో స్ఫూర్తివై నిలబడ్డావు
చేనేతల అల్లికల్లో వేకువ పొద్దై పొడిచావు
పట్టు వస్త్రాలలో పల్లెపట్టువైనావు
వాహనాలను బతుకు దారిలో నడిపావు
పరాశక్తిగా లోకాన్నే ఏలినావు
తిరుగులేని ప్రతిభకు మూలమైనావు
ఎదురులేని మనిషిగా ఎదిగిపోయావు
భూమి ఆకాశాలకు వారధివైనావు
త్రిలోకాలకు త్రికరణశుద్ధిగా మెలిగావు
నువ్వు అబలవి కాదు సబలవి
అన్నింటిలో మేటితనానికి ప్రతీకవి

– నరెద్దుల రాజారెడ్డి
9666016636

## నా నమ్మకాల మీద నేను నడుస్తాను"



కొన్ని సమ్మోహిత పృథఃకరణలు
చుట్టూ అవర్ణాలైనప్పుడు
నేను విశాల సమూహం మీద
మార్పు కోసం కొన్ని
మాటల చినుకుల్ని
జల్లుతుంటాను.
వాళ్లు నా కేసి అసహనంగా
చూసి
ఓ పెడసరపు నవ్వు
నవ్వుతారు.
రుగ్మతల్ని మాన్పడానికి
నేను మానసిక వైద్యున్ని కాను.
నా మాటల ఔషధాలేమాత్రమూ
రుచించని చేదు మాత్రలు.
అయినా సరే !
నేను పదేపదే వాళ్ళ నిర్లిప్తతల
మీద ఆప్యాయతల పన్నీరు
చిలకరిస్తూనే ఉంటాను.
మంచి చుట్టూ గాలిలా
వీస్తుంటాను కదా!
నా దారుల నడిచే వాళ్ళని
వెంటేసుకు సైన్యమై
సాగిపోతుంటాను.
గొంతుల్ని నొక్కినవ్వే
వికట్టాట్టహాసాల్ని
నేను అనుమతించను.
వాళ్ళ అరుపుల్ని
పరిశుద్ధ వచనాలతో శుద్ధి
చేస్తాను
కన్నీటిని వర్షించే నయనాల
నుండి ఆనందభాష్పాల్ని
కాంక్షిస్తాను.
నా నమ్మకాల మీద నేను
నిటారుగా నడుస్తాను.
కొన్ని సిద్ధాంతాల్ని ఇబ్బందులేవీ
కలగనంతవరకు
తలొగ్గి నమ్ముతుంటాను.
తరాలుగా నారక్తంలో
నిక్షేపించబడ్డ భావాల్ని నేనెలా
వొదులుకోను?

లేదాళ్ల రాజేశ్వరరావు,
9441873602,

## ఆసాంతం నువ్వేలే..



దారం తెగిన గాలి పతంగులా
కొట్టుమిట్టడుతూ ఊపిరాడక
చెట్టుకొమ్మనో, పిట్ట చాటునో
గుట్టుగా నే కూర్చుండిపోతే
ఆయువూది ప్రాణం పోసావు
నీ జాడ కానరాక
నేనుక్కిరి బిక్కిరవుతున్న వేళ
ఉన్నపాటున ప్రత్యక్షమై
నీ కనుసైగలో నను బంధించి
నా మదినల్లకల్లోలం చేసావు
ఏకాంతంలో నేనున్నప్పుడు
ఆసాంతం నేనున్నానని మాటిచ్చి
నీ కౌగిటిలో నను చేర్చుకొని
గాలైనా చొరబడలేనంతగా
నను నీలో ఐక్యం చేసుకొన్నావు
క్షణమైనా నిను వీడి అడుగేయలేనిప్పుడు
నీ పలుకులు నా చెవులకు వినబడకుంటే
నా చుట్టూ ఉన్న నిశ్శబ్దం
నా గుండెను ముక్కలు ముక్కలు చేస్తుంది
నరాలన్నీ ఎవరో నలిపేస్తున్నట్టుగా వుంది

వాసి జ్యోత్స్న
9866843005

## జయ జయహే మాతృభాష

మాతృభాషలకు మా వందనం
మాతృమూర్తులకు అభివందనం
జయహే మాతృభాషల సుదినము
జయ జయహేమాతృభాషలు సతము
ప్రపంచ మాతృభాషా దినోత్సవం
కావాలి జగతికి ఇది మహోత్సవం
ప్రతి జాతి తన ప్రగతి
ప్రతి జాతి తన జాగృతి
ప్రతి జాతి తన సంస్కృతి
ముడిపడి ఉన్నది భాషలో
మనుగడ వున్నది దానిలో
అమ్మ లాలి పాటవోలె హాయి గొలుపు
తేట తేనీయ పలుకుల తీపి గలుగు
మది పరవసించు మాతృభాష వినిన
అలుసు చేయకండి అసలు భాషను
కొసరు చేయకండి మరిగి పరభాషను
అన్యభాషలు మాట్లాడ హాయి రాదు
అమ్మ భాషను మాట్లాడ హాయి గలుగు
సొంత భాషను సుంత భాష చేయకండి
సొంత ఇంటిని అద్దె ఇల్లుగ మార్చకండి
భారతీయుని జన్మంబు భవ్యమగును
తెలుగువారుగ జన్మదివ్యమగును
మాతృభాష తెలుగగుట మనకు వరము
కమ్మనైన తెలుగు మన మాతృ భాషర
అసలు తెలుగు తల్లికి సున్నమిచ్చి
కొసరు ఇంగ్లీషు పిన్నికి బెల్లమిచ్చి
తెలుగుకు తెగులు చేయకండి
ఇంగ్లీషుకు వలపు చూపకండి
మాతృభాషల పలుకులు మధురిమలై వర్ధిల్లాలి
మాతృమూర్తులిక అమృతమూర్తులై వెలగాలి
అమ్మను అమ్మ నేలను మరవకండి
కమ్మనైన అమ్మనుడిని వదలకండి

రాఘవ కేదారి
6362973252

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 'సూపర్ డిలైట్ మార్చ్'




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 'హ్యుందాయ్ సూపర్ డిలైట్ మార్చ్,' యాజమాన్యం యొక్క ఆనందాన్ని జరుపుకోవడానికి మరియు హ్యుందాయ్ కుటుంబంలో భాగం కావడానికి కుటుంబాలు మరియు స్నేహితులను ఒకచోట చేర్చే లక్ష్యంతో ఒక అద్భుతమైన విక్రయ ప్రమోషన్ ప్రచారాన్ని ప్రకటించింది. కస్టమర్లు ఇప్పుడు రూ. వరకు ప్రయోజ నాలను పొందవచ్చు. 55,000/-* హ్యుందాయ్ వేదికపై, రూ. 35,000/- హ్యుందాయ్ ఎక్స్టర్పై, రూ. వరకు. హ్యుందాయ్ i20పై 50,000/-* మరియు రూ. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 ఎన్ఐఓఎస్ పై రూ.53,000/. అద్భుతమైన ఆఫర్లపై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "ఈ మార్చిలో, హ్యుందాయ్ వాహనాన్ని సొంతం చేసుకున్నందుకు ఆనందాన్ని పురస్కరించు కుని మా విలువైన కస్టమర్లకు అద్భుతమైన ఆఫర్లు మరియు రివార్డులను అందించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. సరిపోలని విలువతో అగ్ర శ్రేణి ఉత్పత్తులను అందించ డం ద్వారా కస్టమర్ అంచనా లను అధిగమించాలని మేము విశ్వసిస్తున్నాము. ఈ ప్రత్యేక మైన డిస్కౌంట్లు మరియు ప్రత్యేక రివార్డ్ల ద్వారా, హ్యుందాయ్ని సొంతం చేసుకోవాలని కోరుకునే ప్రతి ఒక్కరినీ శక్తివంతం చేయడమే మా లక్ష్యం. మేము కస్టమర్లు తమ ఫేవరెట్ హ్యుందాయ్ కారును ఇంటికి నడపమని ఆహ్వానిస్తున్నాము మరియు ఈ అద్భుతమైన ఆఫర్ల ప్రయోజనాన్ని పొందండి. అన్నారు.

## ఎయిర్క్రాఫ్ట్ ఫైనాన్సింగ్ను అమలు చేసిన యాక్సిస్ బ్యాంక్




భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, గిఫ్ట్ సిటీ ఐఎఫ్ఎస్సిలో తన అంతర్జాతీయ బ్యాంకింగ్ యూనిట్ ద్వారా ఎయిర్ క్రాఫ్ట్ ఫైనాన్సింగ్ లావాదేవీని అమలు చేసిన మొదటి భారతీయ బ్యాంక్గా అవతరించింది. ఏఐ ఫ్లీట్ సర్వీసెస్ లిమిటెడ్, లీజింగ్ ఆర్మ్ మరియు ఎయిర్ ఇండియా (టాటా గ్రూప్ కంపెనీ) యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ కోసం మైలురాయి ఒప్పందం పూర్తయింది. ఈ మైలురాయి ఏవియేషన్ ఫైనాన్స్ రంగంలో ఒక ప్రధాన పురోగతిని సూచిస్తుంది, సాంప్రదాయకంగా బహుళజాతి బ్యాంకులచే ఆధిపత్యం చెలాయిస్తుంది మరియు విమానాల లీజింగ్ మరియు ఫైనాన్సింగ్ కోసం అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా గిఫ్ట్ సిటీ పాత్రను బలోపేతం చేస్తుంది. ఒప్పందంలో 34 శిక్షణా విమానాల కొనుగోలు కోసం దీర్ఘకాలిక యుఎస్డి రుణం ఉంటుంది, ఇది మహారాష్ట్రలోని అమరావతిలో ఎయిర్ ఇండియా రాబోయే పైలట్ శిక్షణా సంస్థలో అమలు చేయబడుతుంది. ఈ సదుపాయం భారతదేశం యొక్క అతిపెద్ద పైలట్ శిక్షణా కేంద్రాలలో ఒకటిగా మారనుంది, ఇది దేశం యొక్క విస్తరిస్తున్న విమాన యాన మౌలిక సదుపాయాలకు దోహదం చేస్తుంది. యాక్సిస్ బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ ఆనంద్ మాట్లాడుతూ, "యాక్సిస్ బ్యాంక్లో, భారత దేశ దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధిని శక్తివంతం చేయడానికి ఆర్థిక ఆవిష్కరణల సరిహద్దులను ముందుకు తీసుకురావాలని మేము విశ్వసిస్తున్నాము. ఈ మార్గదర్శక ఎయిర్క్రాఫ్ట్ ఫైనాన్సింగ్ డీల్, మా గిఫ్ట్ సిటీ ఐబియు టీమ్ ద్వారా ఎండ్-టు-ఎండ్ నిర్మాణాత్మకంగా రూపొందించ బడింది, ఇది భారతదేశంలో పటిష్టమైన ఏవియేషన్ ఫైనాన్స్ ఎకోసిస్టమ్ను రూపొందించే దిశగా ఒక వ్యూహాత్మక అడుగు. ఐఎఫ్ఎస్సి పర్యావరణ వ్యవస్థ లో దాని ఉనికిని పెంచు కోవడం ద్వారా, మా గిఫ్ట్సిటీ ఫ్రాంచైజీ గ్లోబల్ ఏవియేషన్ ల్యాండ్స్కేప్లో భారత దేశ స్థానాన్ని బలోపేతం చేసే హోమ్ గ్రోన్ ఫైనాన్సింగ్ ఆప్షన్లను అందించే సామర్థ్యాలను ప్రదర్శించింది. భారతదేశ విమానయాన పరిశ్రమ కొత్త శిఖరాలను అధిరోహిస్తున్నందున, యాక్సిస్ బ్యాంక్ ఆత్మనిర్భర్ భారత్ దృక్పథానికి అనుగుణంగా డైనమిక్ మరియు అనుకూలీకరించిన ఆర్థిక పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉందన్నారు.

## మహిళలకోసం యోలోబస్ ప్రారంభించిన ఇంటర్సిటీ




హైదరాబాద్ : భారత దేశంలోని ప్రముఖ బస్ టికెటింగ్ ప్లాట్ ఫారమ్ అయిన అభిబస్ (ఇక్సిగో బస్ బిజినెస్), ఇప్పుడు యోలోబస్ ప్రారంభించిన భారతదేశపు మొట్టమొదటి మహిళా-మాత్రమే ఇంటర్ సిటీ బస్సు సర్వీస్ కోసం బుకింగ్ లను సులభతరం చేస్తోంది. మహిళల కోసం ప్రత్యేకమైన యోలోబస్ సర్వీస్ మార్చి 8 నుండి గుర్గావ్-చండీగఢ్ మార్గంలో నడుస్తుంది.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రారంభించడం,యోలోబస్ మహిళా ప్రయాణీకులకు సురక్షితమైన మరియు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది, అదనపు సహాయం మరియు సౌకర్యాన్ని అందించడానికి మహిళా కండక్టర్ ఆన్ బోర్డ్ లో ఉన్నారు. దీనిపై అభిబస్ సిఓఓ రోహిత్ శర్మ మాట్లాడుతూ, "అభిబస్ లో, బస్సు ప్రయాణాన్ని సురక్షితమైనదిగా మరియు మహిళలకు మరింత సౌకర్యవంతంగా చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. గత మూడు నెలల్లో, మేము మహిళా ప్రయాణికుల బుకింగ్ లలో 54% పెరుగుదలను చూశాము, ఒంటరిగా మహిళా ప్రయాణీకుల బుకింగ్లు 50% పెరిగాయి ఫీచర్ వద్ద, ఇది నిల్వలు అనేక మార్గాల్లో మహిళల కోసం ప్రత్యేక సీట్లు. కేటాయింపు ఉంటుందన్నారు. యోలోబస్ సీఈఓ సంజయ్ జాదౌన్ మాట్లాడుతూ, "మహిళా ప్రయాణికుల భద్రత మరియు సౌకర్యమే మాకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుంది. మహిళా దినోత్సవం రోజున ఈ సేవను ప్రారంభించడం అనేది మహిళా ప్రయాణికులను మరింత సురక్షితమైన మరియు విశ్వసనీయమైన ఇంటర్ సిటీ ట్రావెల్ ఆప్షన్ తో జరుపుకోవడానికి మరియు సాధికారత కల్పించడానికి మా మార్గం. అభి బస్ ద్వారా, మహిళలు ఈ సేవను సులభంగా యాక్సెస్ చేయవచ్చు మరియు ప్లాట్ ఫారమ్ లో తమ ప్రయాణాలను సజావుగా బుక్ చేసుకోవచ్చు. ఈ చొరవ ఇంటర్సిటీ ట్రావెల్లో కొత్త బెంచ్మార్క్ను సెట్ చేస్తుందని మేము నమ్ముతున్నామన్నారు.

## కేనాన్ ఇండియా షీ కెన్ విత్ కానన్ క్యాంపెయిన్




ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం, కానన్ ఇండియా కేవలం మహిళలను జరుపుకోవడం మాత్రమే కాదు, షీ కెన్ విత్ కానన్ క్యాంపెయిన్ రం ద్వారా మార్పును వేగవంతం చేయడానికి చర్య తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. 'యాక్సిలరేట్ యాక్షన్' అనే అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్తో సమలేఖనం చేయబడిన ఈ ప్రచారం మహిళా సాధికారత క్షణిక నిబద్ధత కాకూడదని, మహిళలు వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి వీలుగా క్రమబద్ధమైన, స్థిరమైన అవకాశాలను సృష్టించడంపై దృష్టి సారిస్తుందని హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.
ఇది మహిళలను స్ఫూర్తిదాయక రాయబారులుగా మరియు విజయానికి కీలక స్తంభాలుగా జరుపుకుంటుంది, కలుపుకోవడం అనేది కేవలం ఒక విధానం కాదు, ఒక అభ్యాసం అని నొక్కి చెబుతుంది. వృద్ధికి ఆజ్యం పోయడానికి దీర్ఘకాల నిబద్ధతతో, ప్రచారం వారి వృత్తిపరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి కొత్తవారితో మహిళా నాయకులను జత చేసే లీడర్షిప్ %డ% మెంటర్షిప్ ప్రోగ్రామ్ ల వంటి ప్రగతిశీల కార్యక్రమాలను స్పాట్ లైట్ చేస్తుంది. డి-లైట్ ఇనిషియేటివ్ వర్క్-లైఫ్ బ్యాలెన్స్ ని ప్రోత్సహించడానికి సాయంత్రం 5:30 గంటలకు ఆఫీసు లైట్లు ఆఫ్ చేయబడిందని నిర్ధారిస్తుంది, అయితే అంకితమైన క్యాబ్ సేవలు మహిళా ఉద్యోగులకు సురక్షితమైన ప్రయాణాలను ఎనేబుల్ చేస్తాయి.
కేనన్ ఇండియా ప్రోడక్ట్ కమ్యూనికేషన్ సీనియర్ డైరెక్టర్ సి. సుకుమారన్ మాట్లాడుతూ, "కేనన్ మహిళల సాధికారత విజయాలను జరుపుకోవడం కంటే ఎక్కువగా ఉంటుంది - ఇది వ్యక్తిగతంగా మరియు వృత్తిపరంగా మా వర్క్ ఫోర్స్ విజయం సాధించగల వాతావరణాన్ని పెంపొందించడమే. షీ కెన్ విత్ కానన్ క్యాంపెయిన్ సమానత్వం అనేది ఒక ఆకాంక్ష కాదు, జీవించే వాస్తవికత అని నిర్ధారిస్తూ, నిజమైన మార్పు యొక్క ప్రాముఖ్యతను మేము నొక్కిచెబుతున్నాము. ప్రతిరోజూ మహిళలకు మార్గదర్శకత్వం చేయడం, మద్దతు ఇవ్వడం మరియు పెట్టుబడి పెట్టడం ద్వారా, మేము బలమైన, వైవిధ్యమైన నాయకత్వం మరియు విజయానికి మార్గం సుగమం చేస్తామన్నారు.

## వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్ 2025




ప్రపంచం సీఓపీ 30 కోసం సిద్ధమవుతున్న తరుణంలో క్లైమేట్ ఆకాంక్షను బలోపేతం చేయడానికి, వినూత్న అనుసరణీయ ఫ్రేమ్ వర్క్ను ప్రదర్శించడానికి మరియు క్లైమేట్ న్యాయాన్ని ప్రోత్సహించడానికి ప్రపంచ నాయకులు కలిసి వచ్చారు. వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్ 2వ రోజు సందర్భంగా పలు ఆసక్తిదాయక కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. మార్చి 07, 2025: ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ (టెరి) న్యూఢిల్లీ లో నిర్వహించినవరల్డ్ సస్టెయినబుల్ డెవలప్మెంట్ సమ్మిట్ 2025 రెండో రోజున పలు ముఖ్యమైన కార్యక్రమాలు జరిగాయి. "బహుళ పక్ష సిఓపి 30 మరియు సిఓపి 33 మార్గంలో" అనే ఆకర్షణీయమైన సెషన్ ప్రముఖ క్లైమేట్ నిపుణులు, మేధావులు, వ్యూహకర్తలు, విధాన నిర్ణేతలు, దార్శనికులు పాల్గొన్నారు. ప్రభావ వంతమైన ప్రపంచ వ్యూహాలను రూపొం దించడానికి దేశాలపరంగా నిర్ణయించబడిన భాగస్వామ్యాలను నవీకరించవలసిన తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పారు. గ్లోబల్ స్టాక్టేక్ ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ఎన్డీసీ 3.0ని నిర్ధారించడం-నిజమైన ప్రభావాన్ని అందించడా నికి ప్రతిష్టాత్మక లక్ష్యాలు మరియు ఎక్కువ జవాబుదారీతనం కోసం ప్రముఖ ప్యానలిస్టులు పిలుపునిచ్చారు. ప్రపంచ క్లైమేట్ చర్య, జవాబు దారీతనం ఫ్రేమ్వర్క్లను బలోపేతం చేయడంలో యూఏఈ -బెలెం వర్క్ ప్రోగ్రామ్ పాత్రను కూడా చాటిచెప్పారు. బ్రెజిల్లోని బెలెమ్ లో జరిగే సీఓపీ 30 కంటే ముందు దేశాలు తమ ఎన్డీసీ 3.0 నిబద్ధతలను ప్రదర్శించడానికి సిద్ధమవుతుండగా, భారతదేశం సీఓపీ 33 కోసం హోస్టింగ్ బిడ్ను సమర్పిం చింది. టెరికి చెందిన డిస్టింగ్విష్డ్ ఫెలో శ్రీ ఆర్ఆర్ రష్మి ఈ సెషన్కు సమన్వయకర్తగా వ్యవహరించారు. సుస్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి, క్లైమేట్ న్యాయాన్ని నిర్ధారించడానికి, ప్రపంచ క్లైమేట్ తీరుతెన్నులను రూపొందించడంలో దక్షిణార్థ గోళానికి భారతదేశాన్ని కీలక స్వరంగా ఉంచడానికి పటిష్ఠ మార్గాలు మరియు కొలవదగిన పరిష్కారాలను వివరించడం ద్వారా స్పష్టమైన మరియు ప్రభావవంతమైన వ్యూహాలను రూపొందించడం లక్ష్యంగా ఈ సెషన్ జరిగింది. ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్ (ఐపీసీసీ) చైర్ ప్రొఫెసర్ జిమ్ స్కీయా 'సైన్స్ లీడర్షిప్' అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "2018లో గ్లోబల్ వార్మింగ్ ను 1.5°Cకి పరిమితం చేయడంపై ఐపీసీసీ ప్రత్యేక నివేదికలో, 'భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్ర నియమాల పరిధిలో 1.5°Cకి వేడెక్కడాన్ని పరిమితం చేయడం సాధ్యమే' అని నేను చెప్పినట్లు ఉటంకించబడింది, కానీ ఇప్పుడు ఆ ఆకాంక్ష నిజంగా సన్నని దారంతో వేలాడుతోంది. పారిస్ ఒప్పందంలోని మూడులక్ష్యాలపై మనం పురోగతి సాధించక పోతే మనం సుస్థిర అభివృద్ధిని సాధించలేం లేదా పేదరికాన్ని నిర్మూలించలేం. మనం ఈ మూడు లక్ష్యాలపై పురోగతి సాధించక పోతే మన లక్ష్యాలలో దేనిలోనూ పురోగతి సాధించలేం "అని ఆయన అన్నారు.

## డైరెక్ట్ సెల్లింగ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ సమ్మిట్ 2025



కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్మ రియు అసోసియేషన్ ఆఫ్ డైరెక్ట్ సెల్లింగ్ ఎంటిటీస్ ఆఫ్ ఇండియాచే నిర్వహించబడిన డైరెక్ట్ సెల్లింగ్ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సమ్మిట్ 2025 విజయవంతంగా 10,000 మంది మహిళా పారిశ్రామికవేత్తలను ఒకచోట చేర్చింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి. రేఖా గుప్తా, ఢిల్లీ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి, ప్రవీణ్ ఖండేల్వాల్, సిఏఐటి అధ్యక్షుడు మరియు శ్రీమతి. స్మృతి ఇరానీ, మాజీ కేంద్ర మంత్రి మరియు సామాజిక ఆవిష్కర్త భారత దేశం యొక్క కొనసాగుతున్న ఆర్థిక పరివర్తనలో మహిళల కీలక పాత్రను నొక్కిచెప్పారు.
భారతదేశం అంతటా డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమకు విశేషమైన కృషి చేసినందుకు 100 మంది ప్రముఖ మహిళా నాయకులను సత్కరించడం ద్వారా ఈ ఈవెంట్ మహిళా వ్యవస్థాపకతను జరుపుకుంది. వారి స్ఫూర్తిదాయకమైన విజయగాథలు మరింత మంది మహిళలను స్పష్టత మరియు ఉద్దేశ్యంతో వారి వ్యవస్థాపక ప్రయాణాలను ప్రారంభించేందుకు ప్రేరేపించాయి మరియు ప్రోత్సహించాయి.
ఈ సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మాట్లాడుతూ.. భారతదేశం నలుమూలల నుంచి వచ్చిన మీకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఘనస్వాగతం పలుకుతున్నారు. ఒక మహిళను గౌరవిస్తే దేశంలోని మహిళలందరికీ ఆ గౌరవం కలుగుతుంది.అందుకే మన ప్రధాని ఢిల్లీ ముఖ్యమంత్రిగా మహిళను నియ మించినప్పుడు ఆ గౌరవం మహిళలం దరికీ అందింది. మీ స్వంత సమయం, కృషి మరియు సహకారం ప్రకారం పని చేయడానికి ఒక అద్భుతమైన అవకాశం డాక్టర్కి నా హృదయ పూర్వక అభినందనలు. సంజీవ్ కుమార్ మరియు మొత్తం ఏడిఎస్ఈఐ బృందం ఈ ఈవెంట్ను చాలా అందంగా నిర్వహించి, లక్షలాది మంది మహిళలు లఖపతి దీదీలుగా మారడానికి వీలు కల్పించారు. మహిళలు ముందు కు వెళ్లేందుకు అవకాశాలు, శిక్షణ, వనరులు మరియు మార్గదర్శ కత్వం అందించినందుకు మీ సంస్థను కూడా నేను అభినందిస్తున్నాను." ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి శ్రీ పుష్కర్ సింగ్ ధామి మాట్లాడుతూ,"ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీ ఆత్మవిశ్వాసం మరియు కృషికి మీలో ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.
ఈ రోజు మన దేశంలోని మహిళలు సైన్యంలో ఉన్నా, సరిహద్దులను రక్షించడంలో లేదా రాజకీయాలు, విద్య మరియు సైన్స్లో ప్రతిబంధకాలను ఛేదిస్తున్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం మరియు సాధికారత సాధించడం కోసం, మన గౌరవనీయులైన ప్రధానమంత్రి యొక్క దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, మేము కోట్లాది మరుగుదొడ్లను ప్రారంభించడం నుండి మా తల్లులు మరియు సోదరీమణుల భద్రత మరియు శ్రేయస్సు వరకు అనేక చర్యలు చేపట్టాము. వారి స్వంత వ్యాపారాలను ప్రారంభించడానికి మరియు స్వావలంబన పొందేందుకు 5 లక్షల వరకు, మరియు ఇప్పటివరకు, 1 లక్ష మంది మహిళలు ఈ చొరవ నుండి ప్రయోజనం పొందారు. భారతీయ మహిళా వ్యవస్థాపకత పెరుగుతుందని, భారతదేశ ప్రగతిని స్వావలంబన మరియు సంపన్న భవిష్యత్తు వైపు నడిపిస్తుందని నేను విశ్వసిస్తున్నాను."

## గ్రాండ్ షాప్సీ మేళా వచ్చేసింది




బెంగళూరు : భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైపర్-విలువ గల ఇ-కామర్స్ ప్లాట్ ఫారమ్ లలో ఒకటైన ఫ్లిప్కార్ట్ వారిచే షాప్సీ ఈ సంవత్సరం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రాండ్ షాప్సీ మేళా ను ప్రారంభించబోతోంది. మార్చి 1 నుండి 9 వరకు షెడ్యూల్ చేయబడిన ఈ సంవత్సరపు మేళా సాంప్రదాయ వేడుకల ఆనందం మరియు శక్తిని డిజిటల్ ప్రపంచానికి తీసుకువస్తుందని, ఇది దేశవ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు మరపురాని షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని హామీ ఇచ్చింది. 'అతి పెద్ద షాపింగ్ మేళా, అతి తక్కువ ధరలు' అనే థీమ్తో గ్రాండ్ షాప్సీమేళా విలువైన షాపింగ్ యొక్క మాధుర్యం అందిస్తోంది, ఇది ఆకర్షణీయమైన మేళా-నేపథ్య షాపింగ్ అనుభవాన్ని తెస్తుంది.
ఈ కార్యక్రమంపై షాప్సీ బిజినెస్ హెడ్ ప్రత్యూషా అగర్వాల్ మాట్లాడుతూ, "భారత్లోని మా కొనుగోలుదారులకు అమ్మకం ఒక సంఘటన, కానీ మేళా ఒక భావోద్వేగం, ఉత్సాహం, ఆవిష్కరణ మరియు కుటుంబంతో పంచుకున్న క్షణాలతో నిండిన లీనమయ్యే అనుభవం. షాప్సీ మేళా భారత్ యొక్క GenZ మరియు మిలీనియల్ కొనుగోలు దారులకు తప్పక చూడవలసిన గమ్యస్థానంగా మారింది, వారు తమ డిజిటల్ అవగాహన మరియు విలువ గుర్తింపు ఎంపికలతో ఆన్ లైన్ షాపింగ్ ను పునర్నిర్వచించారు. టైర్ -2 మరియు టైర్ -3 ప్రాంతాల మా వినియోగదారులలో దాదాపు 70% మరియు కొత్త లావాదేవీల వినియోగదారులలో 90% మిలీనియల్స్ మరియు Gen Z కావడంతో, మా దృష్టి ప్రాంతీయత మరియు నాణ్యతతో సరసమైన ధరను మిళితం చేసే ఆకర్షణీయమైన, అధిక-శక్తి షాపింగ్ అనుభవాన్ని సృష్టిస్తోంది. విస్తరించిన ఉత్పత్తి శ్రేణితో 500/- లోపు సరసమైన అందుబాటు ధరలు, ఆటల తరహా షాపింగ్ లక్షణాలు మరియు భారత్ యొక్క విభిన్న కొనుగోలుదారులకు అనువైన రియల్ టైమ్ విక్రయాలతో జీఎస్ఎం వారి ఈ మేళా ఒక అడుగు ముందుకు వేసింది. వినియోగదారుల లోతైన అంతర్దృష్టులను ఆవిష్కరణతో కలపడం ద్వారా, మేము నాణ్యమైన షాపింగ్ను మరింత సమగ్రంగా, ఉత్తేజకరమైనదిగా అందుబాటులోకి తీసుకువస్తున్నాము, భారత్ లోని ప్రతి డిజిటల్ కొనుగోలుదారునికి నిజమైన మేళా అనుభవాన్ని తీసుకువస్తున్నాము." అని అన్నారు.

## సెన్సోడైన్ వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్



హాలియన్ (గతంలో గ్లాక్సోస్మిత్ క్లైన్ కన్స్యూమర్ హెల్త్ కేర్)కు చెందిన ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్స్ సెన్సోడైన్), 'ఆన్లైన్లో 24 గంటల్లో అత్యంత ఎక్కువ దంత పరీక్ష పరీక్షలను' విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను నెలకొల్పింది. మహా కుంభ్ 2025లో రికార్డు నెలకొల్పగా, ఈ ప్రయత్నంలో 27,000 మందికి పైగా వ్యక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఇది చురుకైన నోటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి భారతీయులకు అవగాహన కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. తన నిబద్ధతను మరింత ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సెన్సోడైన్ కొత్తగా విడుదల చేసిన 20 ధరకు లభించే చిన్న టూత్పేస్ట్ ప్యాక్ను కూడా వితరణ చేసింది. ఇది సెన్సిటివిటీ రక్షణను మరింత సరసమైనదిగా, మరింత అందుబాటులోకి తీసుకువచ్చేలా తయారు చేశారు. కిప్లే సేథ్, కేటగిరీ లీడ్- ఓరల్ హెల్త్, హాలియన్ఇం డియా సబ్ కాంటినెంట్ మాట్లాడుతూ, " సెన్సోడైన్లో, ప్రజలు తమ నోటి ఆరోగ్యం వైపు మొదటి అడుగు వేయమని ప్రోత్సహించడమే మా లక్ష్యం. మహా కుంభ్-2025లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ను నెలకొల్పడం కేవలం సంఖ్యలు మాత్రమే కాదు- ఇది వేలాది మంది వ్యక్తులను చేరుకోవడం, అవగాహన పెంచడం, నిత్యం మెరుగైన నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా మనం సృష్టించాలనుకుంటున్న ప్రభావానికి సంబంధించిన అని మేము భావిస్తున్నాము. వరల్డ్ ఓరల్ హెల్త్ పేరిట నెల మొత్తం దీనికి సంబంధించిన అవగాహన కల్పించడం, ఉచిత డిజిటల్ దంత పరీక్షలు చేయడం ద్వారా మేము ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్తున్నాము. ఈ నిరంతర ప్రయత్నాల ద్వారా, సెన్సోడైన్ భారతదేశంలో ఓరల్ హెల్త్ పరిస్థితులను ఉన్నతీకరిస్తూనే ఉంది. నోటి సంరక్షణకు సంబంధించిన ఎడ్యుకేషన్, అవగాహన మరియు చికిత్సను అందరికీ మరింత అందుబాటులోకి తెస్తుంది" అని వివరించారు.

## కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ జెన్2జెన్ డ్యుయల్ జనరేషన్ పొదుపు పథకం




కోటక్ జెన్2జెన్ ఆదాయం - సమగ్ర ఆర్థిక రక్షణ కోసం రూపొందించిన ఒక నాన్-లింక్డ్ పొదుపు పథకం. ఈ ప్రోడక్ట్ పరిశ్రమలోనే తొలి వినూత్న సమర్పణగా నిలుస్తుంది, ఇది లెగసీ ఎంపిక ద్వారా ఒకే ప్రణాళికలో రెండు తరాలకు ఆదాయం మరియు రక్షణను అందిస్తుంది. దీని ద్వారా కుటుంబాలు భవిష్యత్తు కోసం శాశ్వత ఆర్థిక భద్రతను పొందగలుగుతాయి.
కోటక్ జెన్2జెన్ ఆదాయం నాలుగు విభిన్న ఎంపికలతో అనువైన ప్రణాళికను అందిస్తుంది, ప్రతి ఒక్కటి విభిన్న ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడానికి అనుగుణంగా రూపుదిద్దుకుంది ఇందులో చక్కని పదవీవిరమణ నిధిని రూపొందించుకోవడం నుండి మీ తరువాతి తరానికి సంపద వారసత్వాన్ని అందించడం వరకు ఉంటాయి. మిస్టర్. మహేష్ బాలసుబ్రమణి యన్, ఎండి, కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మాట్లాడుతూ ,"నేటి వినియోగదా రుల ఆర్థిక అవసరాలు విభిన్నంగా మరియు పరిణామవంతంగా ఉంటాయి. కోటక్ లైఫ్లో, లోతైన పరిశోధన మరియు వినియోగదారుల అంతర్దృష్టులను ఆధారంగా చేసుకుని కొత్త ఉత్పత్తులను రూపకల్పన చేయడం మా ప్రాధాన్యత. ఇది కేవలం వినియోగదారుల అంచనాలను తీర్చడమే కాకుండా, వాటిని మించేందుకు మాకు వీలు కల్పిస్తుంది. కోటక్ జెన్2జెన్ ఆదాయం ఈ నిబద్ధతకు ప్రతీక. భారతీయ సంస్కృతిలో విలువలు మరియు వారసత్వం లోతుగా పాతుకుపోయిన విషయమని మేము అర్థం చేసుకున్నాం.
ఈ ప్రత్యేక సమర్పణతో, కుటుంబాలు ఒకే ప్రణాళికలో రెండు తరాలకు ఆదాయం మరియు రక్షణ పొందవచ్చు, తద్వారా భవిష్యత్తు కోసం శాశ్వత వారసత్వాన్ని నిర్మించుకుంటూ ఆర్థిక భద్రతను సాధించగలుగుతాయన్నారు.

## షీ లీడ్ టెక్ ఈవెంట్ నిర్వహించిన ఐఎస్ఏసిఏ




సైబర్ సెక్యూరిటీ రంగంలో మహిళల పాత్ర యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు మరియు నాయకత్వ స్థానాల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిడి డిసిపి శ్రీమతి. శ్వేత, ఐపిఎస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ బెదిరింపులు, కెరీర్ వృద్ధి, డిజిటల్ విశ్వాసం మరియు మహిళల నాయకత్వం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించే స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందించడంపై ఆసక్తికరమైన చర్చలు జరిగిన సందర్భంలో సైబర్ క్రైమ్స్ డిసిపి శ్రీమతి దారా కవిత మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో సైబర్ అవగాహన మరియు చురుకైన భద్రతా చర్యల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఐఎస్ ఏసిఏ హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ జిసిఎస్ శర్మ , నేతృత్వంలో జరిగిన సాంకేతిక రంగంలో భద్రత కార్యక్రమానికి , మహిళా బోర్డ్ సభ్యులు అర్థ వరలక్ష్మి (ఫిలీడః టెక్ డైరెక్టర్), షారన్ (సోషల్ మీడియా డైరెక్టర్), డా. సౌజన్య (అకడమిక్ డైరెక్టర్), పాల్గొన్నరు.

## బంధన్ మ్యూచువల్ ఫండ్ 'ది ఈక్వల్ కాలిక్యులేటర్'




హైదరాబాద్: ఈ మహిళా దినోత్సవం సందర్భంగా బంధన్ మ్యూచువల్ ఫండ్ ది ఈక్వల్ కాలిక్యులేటర్ను ప్రారంభించడం ద్వారా ఆర్థిక ప్రణాళికను పునర్నిర్వచించబోతోంది, ఇది నిజ జీవితంలో కెరీర్ ప్రయాణాలు-పాజ్లు మరియు అన్నింటికి అనుగుణంగా రూపొందించబడిన ఆన్లైన్ సాధనం. సంప్రదాయ పెట్టుబడి కాలిక్యులేటర్ల మాదిరిగా కాకుండా, నిరంతరాయ ఆదాయా లు పొందవచ్చని, ఈక్వల్ కాలిక్యులేటర్ కెరీర్ బ్రేక్లు వాస్తవమని గుర్తించింది, ముఖ్యంగా కుటుంబం, విద్య లేదా వ్యక్తిగత వృద్ధి కోసం దూరంగా ఉన్న మహిళలకు. ఈ రకమైన ఆర్థిక సాధనం విరామం తీసుకోవడం అంటే వెనుకబడి ఉండదని నిర్ధారిస్తుంది. కెరీర్ గ్యాప్లలో కారకం చేయడం ద్వారా, బంధన్ మ్యూచువల్ ఫండ్స్ - ఈక్వల్ కాలిక్యులేటర్ వ్యక్తులు తమ ఆర్థిక భవిష్యత్తును నమ్మకంగా ప్లాన్ చేసుకోవడంలో సహాయప డుతుంది, దీర్ఘకాల సంపద సృష్టికి మరింత ఖచ్చిత మైన రోడ్మ్యాప్ను అందిస్తుంది. 'ది ఈక్వల్ కాలిక్యు లేటర్' అనే పేరు ఆర్థిక ప్రణాళికలో న్యాయమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కెరీర్ విరామాలు సంభవించినప్పుడు కూడా నిజమైన సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా ప్రతి ప్రొజెక్షన్ ఖచ్చి తంగా సమతుల్యంగా ఉందని ఇది సూచిస్తుంది. "బంధన్ మ్యూచువల్ ఫండ్లో, జీవిత విరామాలతో ఆర్థిక స్వాతంత్ర్యం రాజీపడకూడదని మేము విశ్వసిస్తున్నాము" అని బంధన్ ఏఎంసి- సిఈఓ విశాల్ కపూర్ అన్నారు. "ఈక్వల్ కాలిక్యులేటర్తో, వృత్తిప రమైన అంతరాయాలతో సంబంధం లేకుం డా, వారి ఆర్థిక లక్ష్యాలపై నియంత్రణలో ఉండటానికి మేము వ్యక్తులకు-ముఖ్యంగా మహిళ లకు-సాధికారత కల్పిస్తాము. మా సాధనం మీరు మీ ప్రయాణంలో విరామాలతో సంబంధం లేకుండా, మీ ఆర్థిక ఆకాంక్షలకు అనుగుణంగా, ఆట మైదానాన్ని సమం చేసే గణనను అందుకోవడానికి నిర్ధారిస్తుందన్నారు.

### 8 లక్షల మందికి పైగా మహిళలకు

## సాధికారతనిస్తున్న హ్యుందాయ్ మోటార్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (HMIL) యొక్క దాతృత్వ విభాగం, సంవత్సరాలుగా వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా 8 లక్షల మంది మహిళల జీవితాలను ప్రభావితం చేసింది. ఎర్త్, మొబిలిటీ మరియు హోప్ యొక్క ప్రధాన స్తంభాల క్రింద ఉన్న ఈ ప్రోగ్రామ్లు, హ్యుందాయ్ యొక్క గ్లోబల్ డైరెక్షన్ క్రియేటింగ్ షేర్డ్ వాల్యూ - 'కొనసాగించు' ద్వారా మార్గనిర్దేశం చేయబడ్డాయి, దీర్ఘకాలిక సానుకూల సామాజిక మార్పును నొక్కి చెబుతాయి. HMIF యొక్క విభిన్న కార్యక్రమాలు ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం మరియు నైపుణ్యం ద్వారా ఉపాధి కల్పన వంటి సామాజిక సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలపై దృష్టి సారించాయి. మహిళా సాధికారత కోసం హెచ్ఎంఐఎఫ్ చేస్తున్న ప్రయత్నాలను స్పృశిస్తూ, ఎవిపి & వర్టికల్ హెడ్ - కార్పొరేట్ వ్యవహారాలు, కార్పొరేట్ కమ్యూనికేషన్ & సోషల్ - హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ పునీత్ ఆనంద్ మాట్లాడుతూ , "హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్లో మా అంకితభావంతో చేసిన ప్రయత్నాల ద్వారా, మహిళల సాధికారత శాశ్వతమైన సామాజిక మార్పును కలిగిస్తుందని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. మహిళలు తమ సొంత స్థిరమైన జీవనోపాధిని నిర్మించుకోవడానికి మార్గాలను సృష్టించడం ద్వారా మా కార్యక్రమాలు ఆరోగ్య సంరక్షణ మరియు నైపుణ్యాభివృద్ధికి మించినవి. హ్యుందాయ్ మోటార్ కంపెనీ యొక్క గ్లోబల్ విజన్ 'ప్రోగ్రెస్ ఫర్ హ్యూమానిటీ' ద్వారా మార్గనిర్దేశం చేయబడి, మంచి రేపటిని నిర్మించడానికి స్వావలంబన మరియు అవకాశాలతో మహిళలకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము. సంవత్సరానికి 8 లక్షల మంది మహిళలకు సాధికారత కల్పిస్తూ, మేము ఇప్పటివరకు సాధించిన ప్రభావం గురించి మేము గర్విస్తున్నాము మరియు స్థానిక కమ్యూనిటీలతో నిరంతర ఆవిష్కరణలు మరియు సహకారం ద్వారా వెనుకబడిన మహిళల అభ్యున్నతికి మా ప్రయత్నాన్ని కొనసాగించాలని మేము కోరుకుంటున్నామన్నారు.

## హౌసింగ్.కామ్ 'హ్యాపీ న్యూ హోమ్స్ 2025'




న్యూఢిల్లీ, దేశం నం.1 రియల్ ఎస్టేట్ యాప్ హౌసింగ్.కామ్ తన ప్రతిష్టాత్మక 'హ్యాపీ న్యూ హోమ్స్ 2025' (హెచ్ ఎన్హెచ్ 25) యొక్క 8వ ఎడిషన్ను లాంచ్ చేయనుంది. మార్చి 10 నుంచి ఏప్రిల్ 10, 2025 వరకు నెల రోజుల పాటు ఈ మెగా వర్చువల్ ప్రాపర్టీ ఫెస్ట్ జరుగనుంది. దేశవ్యాప్తంగా 34 నగరాలకు విస్తరించనున్న ఈ ఈవెంట్లో అగ్రశ్రేణి డెవలపర్లు, ప్రత్యేక ఆఫర్లు, మౌలిక సదుపాయాలు కలిగిన ప్రాజెక్టులు అందుబాటులో ఉండనున్నాయి. గత ఏడాది జరిగిన మెగా హోమ్ ఉత్సవ్ 2024 విజయాన్ని కొనసాగిస్తూ, హెచ్ఎన్హెచ్ 25 భారతదేశపు ప్రాప్టెక్ విభాగంలో కొత్త మైలురాళ్లను నెలకొల్పనుంది. దేశవ్యాప్తంగా 4,400కు పైగా డెవలపర్లు & చానల్ పార్ట్నర్లతో, మెట్రో నగరాల నుండి టియర్-II, టియర్-III నగరాల వరకు విస్తరించి ఉన్న రెసిడెన్షియల్ ప్రాపర్టీలను ప్రదర్శించనుంది. ఈ సందర్భంగా హౌసింగ్.కామ్ చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ (సిఆర్ ఓ) అమిత్ మసాల్దాన్ మాట్లాడుతూ "హెచ్ ఎన్ హెచ్ 25 ద్వారా మేము ఆధునిక గృహ కొనుగోలుదారుల అభిరుచులు మరియు మారుతున్న అవసరాలకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను అందిస్తున్నాము. మా కృతనిశ్చయం కేవలం ప్రాపర్టీలను ప్రదర్శించటంలో మాత్రమే కాదు - పారదర్శకత మరియు టెక్నాలజీ కలిసిన సమగ్ర రియల్ ఎస్టేట్ ఎకోసిస్టమ్ను అందించడంలో ఉంది. 34 నగరాలకు విస్తరించిన ఈ విభిన్న విస్తరణ ద్వారా, భారతదేశపు వివిధ ప్రాంతాల్లో నాణ్యమైన గృహాలను అందుబాటులోకి తేనడంపై మా అంకితభావాన్ని చాటుతోంది." అని అన్నారు.

సూర్య
విజయవాడ
సోమవారం
10 మార్చి 2025



# ట్రంప్ ది టారిఫ్ టెర్రరిజం

- మేధో వలస రాజ్యాలను స్థాపనకు ట్రంప్ ప్రయత్నం
- భారత్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది
- యోగా గురు బాబా రాందేవ్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'టారిఫ్ టెర్రరిజం'ను ప్రోత్సహిస్తున్నారు. పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలను బెదిరించడం ద్వారా మేధో వలస రాజ్యాలను స్థాపించాలని ట్రంప్ ప్రయత్నిస్తున్నారని ప్రముఖ యోగా గురు బాబా రాందేవ్ ఆరోపించారు.
డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలపై పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్, ఎండీ ఆచార్య బాలకృష్ణ ఆదివారం స్పందించారు. ఇప్పుడు మేధో వలస రాజ్యాల కొత్త యుగం మొదలైంది. డొనాల్డ్ ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి టారిఫ్ టెర్రరిజంలో ప్రపంచ రికార్డు సృష్టించాడని రాందేవ్ అన్నారు.
పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలను బెదిరిండచం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాడని రాందేవ్ అన్నారు. ఆర్థిక ఉగ్రవాదంతో ట్రంప్ ప్రపంచాన్ని వేరే యుగంలోకి తీసుకెళ్తున్నాడని ఆరోపించారు.
ఇలాంటి విధ్వంసకర శక్తులన్నింటికీ సమాధానం చెప్పడానికి, ఇండియాను బలమైన దేశంగా నిర్మించడానికి భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని రాందేవ్ కోరారు.
శక్తివంతమైన దేశాలు ప్రపంచాన్ని విధ్వంసం వైపు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాయి.
ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల మధ్య భారత్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. కాగా, ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్యులైన మెక్సికో, కెనడా, చైనాల నుంచి దిగుమతయ్యే వస్తు వలపై భారీ సుంకాలను విధించారు. అయితే వీటిపై చర్చల అనంతరం వాహన తయారీదా రులకు ఒక నెల మినహాయింపు ఇచ్చారు.
ఏప్రిల్ 2 నుంచి పరస్పర సుంకాలను విధించాలని ట్రంప్ భావిస్తున్నారు. ఇండియా పై కూడా సుంకాలు విధిస్తామని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు.



# ఈ గర్జనలను సంరక్షిద్దాం

- మధ్యప్రదేశ్ టైగర్ సఫారీకి మాధవ్ టైగర్ రిజర్వ్ హెూదా
- తొమ్మిదవ టైగర్ రిజర్వ్ ప్రారంభించిన ప్రధాని మోడీ




దేశం 58వ టైగర్ రిజర్వును చేర్చిన తర్వాత భారతదేశం యొక్క గొప్ప వన్యప్రాణుల వైవిధ్యం మరియు పరిరక్షణ పట్ల సాంస్కృతిక నిబద్ధతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం హైలైట్ చేశారు. మధ్యప్రదేశ్లోని మాధవ్ టైగర్ రిజర్వ్ రాష్ట్రంలో తొమ్మిదవ టైగర్ రిజర్వ్గా మారింది మరియు భారతదేశ పరిరక్షణ ప్రయత్నాలకు తాజా చేరికపై ఆయన మాట్లాడుతూ "వన్యప్రాణుల ప్రేమికులకు అద్భుతమైన వార్త! భారతదేశం వన్యప్రాణుల వైవిధ్యం మరియు వన్యప్రాణులను జరుపుకునే సంస్కృతితో ఆశీర్వదించబడింది. జంతువులను రక్షించడంలో మరియు సుస్థిర గ్రహానికి తోడ్పడడంలో మేం ఎప్పుడూ ముందుంటాం" అని అన్నారు .
"దేశం 58వ టైగర్ రిజర్వును దాని జాబితాలో చేర్చిందని ప్రకటించడం ఆనందంగా ఉంది, మధ్యప్రదేశ్లోని మాధవ్ టైగర్ రిజర్వ్ తాజాగా ప్రవేశించింది. ఇది ఎంపీకి 9వ టైగర్ రిజర్వ్" అని తన ట్విట్టర్లో రాశారు.
"వన్యప్రాణి ప్రేమికులు మరియు సంరక్షకులందరినీ నేను అభినందిస్తున్నాను. నిస్వార్థంగా కృషి చేస్తున్న మన అటవీ అధికారుల నిర్విరామ కృషికి ఈ పరిణామం నిదర్శనం" అన్నారాయన. ఈ నెల



ప్రారంభంలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్లోని గిర్ నేషనల్ పార్క్లో సింహం సఫారీ చేశారు. ప్రధాన మంత్రి బృహద్ గిర్ భావనను ప్రవేశపెట్టారు, గిర్ నేషనల్ పార్క్ మరియు అభయారణ్యం దాటి 30,000 చ.కి.ల వరకు పరిరక్షణ దృష్టిని విస్తరించారు. బర్దా నుండి బొటాడ్ వరకు కిమీ ప్రాంతం, ఇక్కడ ఆసియా సింహాలు కనిపిస్తాయి. గ్రేటర్ గిర్ అభివృద్ధితో, అతను స్థానిక వర్గాల సంక్షేమం మరియు పురోగతికి కూడా హామీ ఇచ్చారు

# నేడు పార్లమెంట్ బడ్జెట్ సెషన్ పునఃప్రారంభం

## కీలక బిల్లులపై చర్చ



పార్లమెంట్ బడ్జెట్ సెషన్ కొంత విరామానంతరం సోమవారం తిరిగి ప్రారంభం కాబోతోంది. సోమవారం నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు 20 సార్లు పార్లమెంట్ సమావేశాలు జరగబోతున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలు చర్చకు రాబోతున్నాయి. ముఖ్యంగా మణిపూర్ అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మణిపూర్ కోసం బడ్జెట్ను సోమవారం పార్లమెంట్కు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ రాజీనామా తరువాత మణిపూర్లో ఫిబ్రవరి 13 నుంచి రాష్ట్రపతి పాలన అమలులో ఉంది. అలాగే ఓటర్ ఐడీ కార్డులపై డూప్లికేట్ ఎపిక్ సంఖ్యల సమస్య గురించి ప్రతిపక్షాలు ఆందోళన చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ డూప్లికేట్ ఎపిక్ సంఖ్యలతో ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే మణిపూర్లో తాజా హింసాకాండ, ట్రంప్ ప్రభుత్వంతో భారత్ వ్యవహరణ తీరు వంటి సమస్యలను కూడా ప్రతిపక్షాలు కూడా లేవనెత్తే అవకాశం ఉంది. కాగా, బడ్జెట్ పద్దులకు పార్లమెంట్ ఆమోదముద్ర పొందడం, బడ్జెట్ సంబంధిత అంశాలను పూర్తి చేయడం, మణిపూర్ బడ్జెట్కు, వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం పొందడంపైన ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించబోతోంది.

# న్యూయార్క్ సమీపంలో కార్చిచ్చు..

- నగరాన్ని కమ్మేస్తున్న పొగ
- నగర పౌరులు ఉక్కిరిబిక్కిరి




న్యూయార్క్: నగరాన్ని కార్చిచ్చు పొగ కమ్మేస్తోంది. శనివారం లాంగ్ ఐలాండ్లోని హెూంప్టన్స్లో ఈ మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది దీనిని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తీవ్రమైన గాలుల కారణంగా దట్టమైన పొగ ఆకాశమంతటా వ్యాపిస్తోంది. ఫలితంగా కొన్ని ప్రధాన రహదారులను అధికారులు మూసివేశారు.
హెూంప్టన్స్లో నాలుగు చోట్ల ఈ మంటలు పుట్టుకొచ్చాయి. మధ్యాహ్నం 1 గంటకల్లా మోరిచెస్, ఈస్ట్ పోర్టు, వెస్ట్ హెూంప్టన్స్ తో సహా పలు ప్రాంతాలకు ఇవి వ్యాపించాయి. దీంతో ఆ ప్రదేశాలు దట్టమైన పొగతో నిండిపోయాయి. మూడు చోట్ల మంటలు అదుపులోకి తీసుకురాగా.. హెూంప్టన్స్లో 50 శాతం అగ్నికీలలను ఆర్పేశారు. ఈ కార్చిచ్చు కారణంగా రెండు వాణిజ్య భవనాలు కాలిపోయాయి. అయితే, స్థానికంగా ఉన్న గృహాలకు మాత్రం ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు చెబుతున్నారు. పెద్ద ఎత్తున గాలులు వీయడంతో దట్టమైన పొగ నగరమంతా వ్యాపించింది.

**ట్రంప్ చర్చలు సమస్యల పరిష్కారానికి కాదు.. ఖమేనీ**

ఇక న్యూయార్క్ గవర్నర్ హెూచుల్ అక్కడ అత్యవసరస్థితిని ప్రకటించారు. స్థానికులను ఆ ప్రాంతం నుంచి తరలిస్తున్నట్లు తెలిపారు. మంటలను అదుపుచేసేందుకు హెలికాప్టర్లతో నీటిని చల్లుతున్నట్లు వెల్లడించారు. పొగ కారణంగా గాలి నాణ్యత క్షీణిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# వాణిజ్య సంబంధాల బలోపేతానికే సుంకాల తగ్గింపు..!

న్యూఢిల్లీ: భారత్ అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తుందన్న అంశాన్ని తాను బహిరంగంగా లేవనెత్తడం వల్లే.. ఆ దేశం ఆందోళన చెంది సుంకాలను తగ్గించడానికి అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) ఇటీవల పేర్కొన్నారు. ఈ విషయంపై భారత అధికారిక వర్గాలు మాత్రం ఆ వ్యాఖ్యలను తోసిపుచ్చుతునట్లు సమాచారం. సుంకాల తగ్గింపునకు చర్యలు నిజమే అయినప్పటికీ.. ఆయన ఆరోపణలతో తాము ఈ నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను పెంపొందించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించాయి.
"గతంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో భారత్ వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే వంటి దేశాలపై సుంకాలను తగ్గించింది. ప్రస్తుతం ఐరోపా సమాఖ్య, యూకేతోనూ పలు ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అగ్రరాజ్యంతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి వీటిని తగ్గించాలని న్యూఢిల్లీ నిర్ణయం తీసుకుంది. అంతే కానీ, అమెరికా భారత్పై విధించనున్న సుంకాల అమలుకు సమయం దగ్గరపడుతున్నందుకు కాదు" అని భారత అధికారులు చెబుతున్నట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.
నివేదికల ప్రకారం.. వ్యవసాయ ఉత్పత్తులు మినహా దాదాపు అన్ని వస్తువులపై సుంకాలను తొలగించాలని అమెరికా భారత్ను కోరింది. న్యూఢిల్లీకి వాషింగ్టన్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. గత ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కాగా 2030 నాటికి దీనిని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో భారత్ ముందుకు వెళ్తోంది. గత నెల ప్రధాని మోదీ



అమెరికా పర్యటనకు వెళ్లిన సమయంలో 2025 చివరి నాటికి.. ఇరుదేశాల మధ్య పరస్పరం ప్రయోజనకరమైన బహుళ రంగాల ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తొలిదశపై చర్చలు జరపడానికి ట్రంప్ అంగీకరించారు. ఇందులో భాగంగానే మరిన్ని వస్తువులకు మార్కెట్లు తెరవడం, సుంకాల అడ్డంకులను తొలగించడానికి ఇరుదేశాల నేతలు ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.
భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. న్యూఢిల్లీని టారిఫ్ కింగ్గా అభివర్ణిస్తూ.. తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆయన ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనాలపై విధించే సుంకాలు.. అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బీటీఏ కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని పేర్కొంది.

# ఎయిమ్స్లో చేరిన ఉపరాష్ట్రపతి

## పరామర్శించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ ఎయిమ్స్లో చేరారు. ఆదివారం ఆయన ఛాతి నొప్పితో బాధపడినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ను తెల్లవారుజామున 2 గంటలకు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు తీసుకెళ్లారు. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో ఆయనకు చికిత్సను అందిస్తున్నారు.
కాగా ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన?డ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్'లో పోస్టు చేశారు. జగదీప్ ధన?డ్ ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# "హెూలీ వర్సెస్ శుక్రవారం నమాజ్"... పోలీస్ అధికారికి యోగి మద్దతు

- ఉత్తర్ప్రదేశ్లో హెూలీ వర్సెస్ శుక్రవారం నమాజ్
- హెూలీ వ్యాఖ్యలు చేసిన పోలీస్ అధికారికి సీఎం యోగి మద్దతు

లక్నో: ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ సంభాల్ పోలీస్ అధికారి హెూలీ, శుక్రవారం నమాజ్ గురించి వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. అయితే, ఆ పోలీస్ అధికారికి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మద్దతుగా నిలిచారు. అధికారి వ్యాఖ్యల్ని సీఎం యోగి సమర్థించారు. "హెూలీ ఏడాదికి ఒకసారి మాత్రమే వస్తుంది. కానీ శుక్రవారం నమాజ్ ప్రతీ వారం ఉంటుంది. ఒక వ్యక్తి మసీదుకు వెళ్లాల్సిన అవసరం లేదు, ఒకవేళ వెళ్లాల్సి వస్తే అతడికి రంగులతో సమస్య ఉండకూడదు" అని సంభాల్ సర్కిల్ ఆఫీసర్ అనూజ్ చౌదరి అన్నారు.



ఈ వ్యాఖ్యల చుట్టూ వివాదం చెలరేగింది. గురువారం, సంభాల్ కొత్వాలి పోలీస్ స్టేషన్లో జరిగిన శాంతి కమిటీ సమావేశం తర్వాత చౌదరి విలేకరులతో మాట్లాడుతూ హెూలీలో పాల్గొనడానికి ఇష్టపడని వారు ఇంటి లోపలే ఉండాలని సూచించారు. "హెూలీ అనేది ఏడాదికి ఒకసారి వస్తుంది, అయితే శుక్రవారం నమాజ్ ఏడాదికి 52 సార్లు జరుగుతాయి. హెూలీ రంగులతో ఎవరైనా అసౌకర్యంగా భావిస్తే, ఆ రోజు వారు ఇంటి లోపలే ఉండాలి. బయటకు వచ్చే వారికి విశాల దృక్పథం ఉండాలి" అని ఆయన అన్నారు.
పోలీస్ అధికారి వ్యాఖ్యలపై ఇండియా టుడే నిర్వహించిన కార్యక్రమంలో సీఎం యోగి స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత నమాజ్ నిర్వహించడానికి అంగీకరించినందుకు మత నాయకులకు ఆదిత్యనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. "సహజంగానే శుక్రవారం ప్రార్థనలు ప్రతీ శుక్రవారం జరుగుతాయి, హెూలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. దీనిని ఆయన ప్రేమతో వివరించారు" అని సీఎం అన్నారు. ముందుగా ప్రార్థనలు చేయాలనుకునేవారు ఇంట్లోనే ప్రార్థనలు చేసుకోవచ్చు, మసీదులను సందర్శించేవారు హెూలీ వేడుకలను గుర్తుంచుకోవాలి అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది హెూలీ, శుక్రవారం నమాజ్ ఒకే రోజు వస్తున్నాయి.
అయితే, పోలీస్ అధికారి వ్యాఖ్యలపై సమాజ్వాదీ(ఎస్పీ) పార్టీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. సమాజ్వాదీ పార్టీ అధికార ప్రతినిధి శర్వేంద్ర బిక్రమ్ సింగ్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి వద్ద మంచి పేరు సంపాదించుకోవడానికి అధికారులు ఆయన చెప్పినట్లు చేస్తున్నారు. అధికారులు బీజేపీ ఏజెంట్లుగా వ్యవహరించవద్దు" అని అన్నారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ వైస్ చైర్మన్ మనీష్ హింద్వీ మాట్లాడుతూ, "ఒక అధికారి, వారు ఎవరైనా, లౌకికంగా ఉండాలి. అప్పుడే ఈ దేశంలో పాలన సరిగ్గా పనిచేయగలదు. లేకుంటే, అది అరాచకానికి దారి తీస్తుంది." అని చెప్పారు.

# అమెరికా నాటో నుంచి నిష్క్రమించాలి: ఎలాన్ మస్క్

- నాటో కూటమి నుంచి అమెరికా నిష్క్రమించాలి
- ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సూచన

వాషంగ్టన్ : ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ కూటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుంచి నిష్క్రమించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీనియర్ సలహాదారు మైక్ లీ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టుకు మస్క్ మద్దతుపలికారు.



వెంటనే అగ్రరాజ్యం నాటో, ఐక్యరాజ్య సమితి నుంచి నిష్క్రమించాలని కోరారు. ఐరోపా దేశాల రక్షణ కోసం యూఎస్ డబ్బులు చెల్లించడం ఏమాత్రం సమంజసమైన విషయం కాదని పేర్కొన్నారు. ఇప్పటికే నాటో భవిష్యత్తుపై ఆ దేశాల్లో సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో మస్క్ వ్యాఖ్యలు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. గతంలో నాటో దేశాల్లో నిధుల కేటాయింపుపై ట్రంప్ మాట్లాడుతూ..కూటమిలో నిర్ణయించిన విధంగా అన్ని దేశాలు రక్షణ వ్యవస్థ బలోపేతానికి తమ జీడీపీ నుంచి తగిన మొత్తంలో నిధులు కేటాయించాలన్నారు. నాటోలోని ఇతర దేశాలు తమ వంతు నిధులను కేటాయించకపోతే తమ రక్షణ దళాలను వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. కాగా రక్షణ వ్యయాన్ని భారీగా పెంచే ఉద్దేశంతో ఈయూ దేశాలు గత వారం బ్రస్సెల్స్లో అత్యవసర శిఖరాగ్ర సమావేశం నిర్వహించాయి. తమ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకునేందుకు 800 బిలియన్ యూరోల (841 బిలియన్ డాలర్ల)తో ప్రణాళిక ప్రతిపాదించాయి. రక్షణ కోసం సభ్య దేశాలకు 162.5 బిలియన్ డాలర్ల రుణాలను అందించే యూరోపియన్ కమిషన్ ప్రతిపాదనపై చర్చించాయి. తాజాగా ఉక్రెయిన్ పట్ల అమెరికా తీరు ఐరోపా దేశాల్లో ఆందోళనను రేకెత్తిస్తోంది. అసలు యూఎస్ వ్యూహం ఏమిటో ఇప్పటికీ స్పష్టంగా తెలియట్లేదని ఈయూ రక్షణ కమిషనర్ ఆండ్రియస్ కుబిలియస్ అన్నారు.

# వైట్హౌస్ సమీపంలో అనుమానితుడు

## అధికారుల కాల్పులు..!



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ సమీపంలో కాల్పులు జరిగాయి. ఓ అనుమానితుడిపై అమెరికా సీక్రెట్ సర్వీస్ బృందం కాల్పులు జరిపింది. అమెరికా కాలమాన ప్రకారం ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకొంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.
ఇండియానా నుంచి వాషింగ్టన్ కు వస్తున్న ఓ వ్యక్తి కదలికలను స్థానిక పోలీసులు గుర్తించారు. అతను వైట్హౌస్ సమీపంలో ఉన్నట్లు సీక్రెట్ సర్వీస్ కు సమాచారం అందించారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అధ్యక్ష భవనానికి కొంత దూరంలో పార్క్ చేసిన ఒక వాహనాన్ని గుర్తించారు. సమీపంలో ఓ వ్యక్తి నడిచి వెళుతుండగా.. అతడి వద్దకు చేరుకునేందుకు ప్రయత్నించారు. అధికారులు రావడాన్ని గమనించిన అతడు వెంటనే తన వద్ద ఉన్న తుపాకీ బయటకు తీశాడు. దీంతో అనుమానితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తుండగా వారి మధ్య ఘర్షణ చోటు చేసుకొంది.
అతడు కాల్పులు జరిపేందుకు యత్నిస్తుండగా.. సిబ్బంది కూడా నిందితుడిపై కాల్పులు జరిపారు. ఆ సమయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్లోరిడాలో ఉన్నారు. ఈ ఘటనలో అనుమానితుడి గాయపడినట్లు అధికారులు మీడియాకు వెల్లడించారు. అతడిని ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనలో సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని.. వారంతా సురక్షితంగా ఉన్నట్లు తెలియజేశారు. అయితే.. ప్రస్తుతం అతడి పరిస్థితి ఎలా ఉందనే విషయం మాత్రం వెల్లడించలేదు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

## మాజీ మంత్రి రాజా భయ్యాపై గృహ హింస కేసు నమోదు



దిల్లీ: ఉత్తరప్రదేశ్ లోని కుందా ఎమ్మెల్యే, మాజీ మంత్రి రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజా భయ్యాపై గృహహింస కేసు నమోదైంది. ఆయన సతీమణి భన్వి సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. దిల్లీలోని సఫ్దర్జంగ్ ఎన్ క్లేవ్ పోలీస్ స్టేషన్లో ఆయనపై మార్చి 7న ఎఫ్ ఐఆర్ నమోదైనట్లు తెలిపారు. రాజా భయ్యా కొన్నేళ్లుగా శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆమె ఫిర్యాదులో ఆరోపించినట్లు పోలీసులు వెల్లడించారు. కుందా నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాభయ్యా.. గతంలో భాజపా, సమాజ్ వాదీ పార్టీల నుంచి మంత్రిగానూ పనిచేశారు. 2018లో జనసత్తా దళ్(లోక్తంత్రిక్) పార్టీని స్థాపించారు.
అయితే, గత కొన్నేళ్లుగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. తన అత్తతో పాటు మిగతా వారు వేధింపులకు పాల్పడినట్లు ఆమె పేర్కొన్నారు. తన వివాహ బంధాన్ని కాపాడుకొనేందుకు తొలుత ఆమె చట్టపరమైన చర్యకు దూరంగా ఉన్నారని.. వేధింపులు ఆగకపోవడంతో ఫిర్యాదు చేసేందుకు ముందుకొచ్చారన్నారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు.

# మహిళల చేత మత మార్పిడి చేస్తే మరణశిక్షే

## కొత్త చట్టం తీసుకొస్తామన్న ఎంపి ముఖ్యమంత్రి

ముంబైః మహిళల చేత బలవంతంగా మత మార్పిడి చేయిస్తే మరణశిక్ష విధిస్తామని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా బలవంతపు మత మార్పిడిపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడిని సహించబోమన్న ఆయన, నిందితులకు మరణశిక్ష పడేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. దీనికోసం తమ ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకు రాబోతోందని చెప్పారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "మా అమాయక ఆడబిడ్డలపై దారుణాలకు పాల్పడే వారిపై రాష్ట్ర ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. వారిని బలవంతం చేసే వారిని మేం వదిలిపెట్టబోయేది లేదు. అలాంటి వారిని జీవించడానికి అనుమతించవద్దు. మత స్వేచ్ఛ చట్టం ద్వారా బలవంతపు మత మార్పిడులు చేసే వారికి మరణశిక్ష విధించే నిబంధన తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం" అని అన్నారు.
ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మండిపడిన కాంగ్రెస్
మరోవైపు, ముఖ్యమంత్రి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆరిఫ్ మసూద్ బీజేపీ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. కాషాయ పార్టీ ఒక నిర్దిష్ట మతాన్ని లక్ష్యంగా చేసుకుందని ఆరోపణ చేశారు. ఆ పార్టీ రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తుందన్నారు.
"మత మార్పిడిలు, మహిళల రక్షణ అని గొప్పలు చేప్పేవారు.. భోపాల్ లో మూడు రోజులు క్రితం ఒక అమ్మాయి తప్పిపోయింది. అయితే ఆమె ఆచూకీ ఇప్పటివరకు కనుక్కోలేదు. ప్రభుత్వం అవసరమైన పనులు మానేసి.. ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని విమర్శించడం ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది" అని మసూద్ అన్నారు.
బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు 'లవ్ జిహాద్'గా పేర్కొంటూ బలవంతపు మత మార్పిడులపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నాయి. ఇందులో భాగంగానే 2021 సంవత్సరం మార్చి 8న మధ్యప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో



మత స్వేచ్ఛ చట్టాన్ని ఆమోదించారు. అక్రమ మత మార్పిడులకు పాల్పడిన వారికి పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50,000 వరకు జరిమానా విధించే నిబంధన ఈ చట్టంలో ఉంది. అలాగే ఈ చట్టాన్ని ఉల్లంఘించి ఎవరు వివాహం చేసుకున్నా.. ఆ వివాహం కూడా చెల్లుబాటు కాదు. ఎవరైనా మధ్య ప్రదేశ్ పౌరుడు తన మతాన్ని మార్చుకుంటే అతని తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకునే విధంగా ఈ చట్టం అనుమతిస్తుంది. అలాగే ఎవరైనా మతం మారాలనుకుంటే జిల్లా యంత్రాంగానికి 60 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ చట్ట ప్రకారం.. ఎవరైనా పెళ్లి పేరుతో మతం మారినా, పెళ్లి చేసుకుంటామని చెప్పి మతం మార్పించినా, లేదా ఒత్తిడి చేసి, మోసపూరితంగా, మతం మార్పించినా అది నేరంగా పరిగణిస్తారు.
మధ్యప్రదేశ్ తో పాటు బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా మత మార్పిడులకు వ్యతిరేకంగా ఇలాంటి చట్టాలు అమలులో ఉన్నాయి. అలాగే తాజాగా మహారాష్ట్రలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
అయితే అక్కడ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాత్రం మత మార్పిడి అంశంపై చట్టం తీసుకువచ్చేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ సమాజంపై మత మార్పిడి ప్రభావాన్ని అధ్యయనం చేసి చట్టం గురించి ప్రతిపాదనలు చేస్తుంది.

### టీటీడీ ఆస్థాన విద్వాంసుడు

# గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూత

తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (76) కన్ను మూశారు. తిరుపతి లోని తన స్వగృహం లో గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వర కల్పన చేసిన గరిమెళ్ల ప్రముఖ సంగీత విద్వాంసుడిగా ప్రఖ్యాతిగాంచారు. 'వినరో భాగ్యము విష్ణుకథ, జగడపు చనువుల జాజర, పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు' లాంటి పలు కీర్తనలకు ఆయనే స్వరాలు సమకూర్చారు. సంప్రదాయ కర్ణాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు. ఈ శుక్రవారమే యాదగిరిగుట్టలోనూ గరిమెళ్ల తన ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. ఇంతలోనే ఆయన మరణవార్త తెలిసి సంగీత ప్రియులు విచారం వ్యక్తం చేస్తున్నారు.



గరిమెళ్ల మృతిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం సంప్రదాయ సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. టీటీడీ ఆస్థాన విద్వాంసుడిగా ఆయన విశేష సేవలందించారని గుర్తు చేసుకున్నారు.

## రోహిత్, విరాట్ వరల్డ్ రికార్డ్

2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య ఫైనల్ షురూ అయ్యింది. ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌కు దుబాయ్ స్టేడియం వేదికైంది. టాస్ నెగ్గిన కివీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలోనే ఫైనల్ మ్యాచ్‌తో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించారు. ఫైనల్ మ్యాచ్‌లో ఫీల్డింగ్‌కు దిగడంతోనే అరుదైన రికార్డు తమ పేరిట లిఖించుకున్నారు. మరి అదేంటంటే?
రోహిత్, విరాట్ ఐసీసీ టోర్నమెంట్‌ల్లో అత్యధిక ఫైనల్ మ్యాచ్‌ల్లో ఆడిన ప్లేయర్లుగా వరల్డ్ రికార్డు కొట్టారు. రోహిత్, విరాట్ తమతమ కెరీర్‌లో ఇప్పటివరకు చెరో 9 సార్లు ఐసీసీ ఫైనల్స్‌లో ప్రాతినిధ్యం వహించారు. మరే ఇతర బ్యాటర్లు కూడా ఇన్ని సార్లు ఐసీసీ టోర్నీల్లో ఫైనల్స్ ఆడలేదు. ఈ లిస్ట్‌లో టీమ్ఇండియా మాజీ ప్లేయర్ యువరాజ్ సింగ్ 8 ఫైనల్స్‌తో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. కాగా, రవీంద్ర జడేజా, మహేల జయవర్ధనే, కుమార సంగక్కర తలో 7 ఫైనల్స్ ఆడారు






# జయహో
# టీమిండియా

## మూడోసారి ట్రోఫీ కైవసం చేసుకున్న భారత్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఘన విజయం సాధించింది. చివరి వరకు ఎంతో ఉత్కంఠ కొనసాగింది. 6 వికెట్ల నష్టానికి భారత్ 254 పరుగులు విజయ కేతనాన్ని ఎగురవేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని కైవసం చేసుకుంది. ఇప్పటికే రెండు ట్రోఫిలు సొంతం చేసుకున్న టీమిండియా తాజా గెలుపుతో మరో ట్రోఫీని ఖాతాలో వేసుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు దాదాపు రూ. 19.48 కోట్లు (%వి% 2.24 మిలియన్లు) లభిస్తాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ ఏడు వికెట్ల నష్టానికి 251 పరుగుల సాధించిన విషయం తెలిసిందే. ఈ లక్ష్యాన్ని భారత్ అధిగమించింది. కెప్టెన్ 76 రన్స్తో అదరగొట్టాడు. విరాట్ కోహ్లీ అనుకున్నన్ని పరుగులు సాధించలేకపోయినప్పటికీ.. శ్రేయస్ అయ్యర్ (48) మాత్రం మెరిశాడు. మొదట రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ ఓపెనర్లుగా రంగంలోకి దిగారు. శాంట్నర్ వేసిన 18.4 ఓవర్కు గ్లెన్ ఫిలిప్స్ గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో సూపర్ క్యాచ్ అందుకోవడంతో శుభ్మన్ గిల్ (31) పెవిలియన్ చేరాడు. అనంతరం రంగంలోకి దిగిన విరాట్ కోహ్లీ(1) బ్రాస్వెల్ వేసిన 19.1 ఓవర్కు ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది. రచిన్ రవీంద్ర వేసిన ఓవర్కు భారీ షాట్ ఆడే ప్రయత్నంలో రోహిత్ స్టంపౌటయ్యాడు. రోహిత్ శర్మ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సుతో 76 రన్స్ పూర్తి చేసుకున్నాడు. భారత్ కీలక సమయంలో శ్రేయస్ అయ్యర్ (48) ఔట్ అయ్యాడు. అక్షర్ పటేల్ బౌండ్రీలతో ఊపు తెచ్చిన అక్షర్(29).. మిచెల్ శాంట్నర్ వేసిన 41.3 ఓవర్కు ఓరూర్కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. క్రీజ్లోకి వచ్చిన కేఎల్ రాహుల్ మొదటి బంతిని బౌండ్రరీకి తరలించాడు. హార్దిక్ పాండ్యా (18), కేఎల్ రాహుల్ (32), జడెజా(5) పరుగులతో భారత్ను గెలిపించారు.

అంతకు ముందు ఈ ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న న్యూజిలాండ్ జట్టు%ొా% భారీ స్కోర్ ఏం చేయలేదు. నిర్ణిత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్ జట్టు%ొా% 251 పరుగులు మాత్రమే చేయగలిగింది. టాప్ ఆర్డర్ న్యూజిలాండ్ ప్లేయర్లు దారుణంగా విఫలం కావడంతో%ొా% తక్కువ స్కోరు చేసింది. అయితే మిడిల్ ఆర్డర్ లో వచ్చిన%ొా% డారైల్ మిచెల్, ఫిలిప్స్, బ్రేస్ వెల్ కాస్త రాణించారు.

అయితే మిగిలిన ఆటగాళ్లు అందరినీ%ొా% టీమిండియా స్పిన్నర్లు ముప్ప తిప్పలు పెట్టారు. అసలు టీమిండియా బౌలింగ్లో ఆడేందుకు%ొా




% గజ గజ వణికిపోయారు న్యూజిలాండ్ ఆటగాళ్లు. ముఖ్యంగా రచిన్ రవీంద్ర, డేంజర్ ఆటగాడు కేన్ విలియమ్సన్ లాంటి ప్లేయర్ల వికెట్లను కుల్దీప్ యాదవ్%ొా% తొందరగానే పడగొట్టడం జరిగింది. దీంతో న్యూజిలాండ్ పెద్ద స్కోర్ చేయలేకపోయింది. వీళ్ళిద్దరి వికెట్లు తీసిన తర్వాత%ొా% రవీంద్ర జడేజా, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చాలా చక్కగా బౌలింగ్ చేశారు. అయితే ఈ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా ఫాస్ట్ బౌలర్లు హార్దిక్ పాండ్యా అలాగే మహమ్మద్ షమీ పెద్దగా వికెట్లు తీయలేకపోయారు. స్పిన్నర్లు ఆదుకోవడంతో టీమిండియా బతికి బయటపడింది.

అయితే ఇవాల్టి మ్యాచ్ లో టీమిండియా ఫిల్టర్లు.. దారుణంగా విఫలమయ్యారు. దాదాపు 7 నుంచి 8 క్యాచ్లు మిస్ చేశారు టీమిండియా ఆటగాళ్లు. రోహిత్ శర్మ నుంచి మొదలుకొని%ొా% శ్రేయస్ అయ్యర్ వరకు%ొా% అందరూ క్యాచ్ లు మిస్ చేశారు. ఆ క్యాచులు పట్టి ఉంటే%ొా% న్యూజిలాండ్ 200 కూడా కొట్టలేకపోయేది. ఇది ఇలా ఉండగా%ొా% న్యూజిలాండ్ ఆటగాలలో విల్ యంగ్ 15 పరుగులు చేయగా.. రచిన్ రవీంద్ర 37 పరుగులతో రాణించాడు. కేన్ మామ 11 పరుగులు చేయగా%ొా% మిచెల్ 63 పరుగులతో దుమ్ము లేపాడు. ఆ న్యూజిలాండ్ వికెట్ కీపర్ లాతం 14 పరుగులు చేయగా.. ఫిలిప్స్ 34 పరుగులు చేశాడు. మైఖేల్ బ్రేస్వెల్ 53 పరుగులు చేసాడు. అటు టీమ్ ఇండియా బౌలర్లలో%ొా% వరుణ్ చక్రవర్తి అలాగే కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు తీశారు. రవీంద్ర జడేజా ఒక్క వికెట్ పడగొట్టాడు. షమీ ఒక వికెట్ తీసాడు. ఈ మ్యాచ్ లో అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా ఒక్క వికెట్ కూడా%ొా% తీయలేకపోయారు. ఇవాల్టి మ్యాచ్ లో మూడు ఓవర్లు వేసిన హార్దిక్ పాండ్యా 30 పరుగులు ఇచ్చాడు












## అద్భుత క్యాచ్

ఫైనల్ మ్యాచ్ పిలిప్స్. డేంజర్ గా మారుతున్న టీమిండియా ఓపెనర్ గిల్ క్యాచ్ పట్టి%ొా% న్యూజిలాండ్ జట్టుకు ఊపిరి పోసాడు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియో చూసిన టీమిండియా ఫ్యాన్స్ కూడా షాక్ అవుతున్నారు. ఇలా ఇలా పడుతున్నావు అంటూ%ొా% ఫిలిప్స్ ను అందరూ మెచ్చుకుంటున్నారు.

## లారా రికార్డును సమం చేసిన రోహిత్ శర్మ..!

ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభంలోనే భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఓ అరుదైన రికార్డును సమం చేశాడు. నేడు దుబాయ్లో ఫైనల్ మ్యాచ్ ఆరంభానికి ముందు టాస్ను మరోసారి ఓడిపోయాడు. వన్డే క్రికెట్లో 12వ సారి వరుసగా టాస్ను కోల్పోయినట్లైంది. దీంతో విండిస్ దిగ్గజం బ్రయన్ లారా (1998-99) సీజన్లో వరుసగా 12 సార్లు టాస్ కోల్పోయిన రికార్డును సమం చేశాడు. ఈ ఫార్మాట్లో భారత్ను అదృష్టం వెక్కరించడం ఇది వరుసగా 15 సారి. 2023 వన్డే వరల్డ్ కప్ భాగంగా అహ్మదాబాద్ వేదికగా ఆస్ట్రేలియాపై టీమ్ఇండియా పోరుతో ఈ పరంపర ప్రారంభమైంది. అప్పటి నుంచి వరుసగా భారత్ టాస్ ఓడిపోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో లారా , రోహిత్ తొలిస్థానంలో సంయుక్తంగా ఉండగా.. నెదర్లాండ్స్కు చెందిన పీటర్ బారెన్ 11 సార్లు టాస్ ఓడిపోయి మూడో స్థానంలో ఉన్నాడు.



సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
సోమవారం
10 మార్చి 2025



సూర్య సినిమా

# మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీలీలను సత్కరించిన మెగాస్టార్



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తనతో కలిసి పని చేసిన మహిళలకు అలాగే ఇతర మహిళామణులకు తన సోషల్ మీడియా వేదిక పైన శుభాకాంక్షలను తెలియజేశారు. మెగా స్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో యువీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విశ్వంభర' సినిమా ప్రస్తుతం అన్నపూర్ణ సెవెన్ ఏకర్స్‌లో శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. అదే స్టూడియోలో మరో షూటింగ్‌లో ఉన్న శ్రీలీలకు ఈ విషయం తెలిసి తనెంతగానో అభిమానించే చిరంజీవి సమీపంలో ఉన్నారని తెలుసుకున్న శ్రీలీల విశ్వంభర సెట్స్‌కు వెళ్లి చిరంజీవిని కలిశారు. మహిళా దినోత్సవం సందర్భంగా తనను కలిసిన శ్రీలీలకు శాలువా కప్పి సత్కరించిన దుర్గాదేవి రూపం ముద్రించిన శంఖాన్ని బహుమతిగా బహుకరించారు మెగా స్టార్ చిరంజీవి. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ప్రత్యేకమైన బహుమతిని అందుకున్న శ్రీలీల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేశారు.

# మార్చి 21న 'శారీ' పై ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌తో వర్మ

విలక్షణ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ లేటెస్ట్ మూవీ 'శారీ'. ట్యాగ్‌లైన్: 'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో, ఆర్జీవి-ఆర్వి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్‌వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మలయాళ భాషల్లో రూపొందిన 'శారీ' చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా రూపొందిన ఈ చిత్రాన్ని పలు యదార్థ ఘటనల ఆధారంగా నిర్మించారు. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంపై ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు రామ్‌గోపాల్ వర్మ.



మేడ్చల్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్ కాలేజీలో రామ్‌గోపాల్‌వర్మ, నటులు సత్య, ఆరాధ్య దేవి, నిర్మాత రవిశంకర్‌వర్మ, రాంగోపాల్‌వర్మ సోదరి విజయ పాల్గొన్నారు. ప్రస్తుతం సమాజంలోని సంబంధాలపై సోషల్ మీడియా ప్రభావం ఎంతవరకు ఉంది అనే విషయంపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలు సుమారు 2,000 మంది విద్యార్థినీ విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు. ముందుగా రాంగోపాల్‌వర్మ మాట్లాడుతూ "భావి భారత నిర్మాతలకు గుడ్ ఈవెనింగ్! మరియు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!! నేను కూడా మీలాగే ఇంజనీరింగ్ స్టూడెంట్‌ని. నిజజీవిత సంఘటనల ఆధారంగా సైకలాజికల్ థ్రిల్లర్‌గా వస్తున్న 'శారీ' మూవీ సోషల్ మీడియా ప్రభావం దాని ద్వారా ప్రమాదభరితంగా జరుగుతున్న కొన్ని అంశాలను ముఖ్య కథాంశంగా తీసుకోవడం జరిగింది. సోషల్ మీడియాలో ఎవరెవరో ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయాలు పెంచుకుని, వాళ్ళ బ్యాక్‌గ్రౌండ్‌గానీ, ఫోర్‌గ్రౌండ్ గానీ తెలుసుకోకుండా గుడ్డిగా నమ్మేయడం వల్ల జరిగిన ఎన్నో ప్రమాదాల గురించి, భయంకర సంఘటనల గురించి మనం చాలా చాలా విన్నాం, చూసాం. అలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ'. సినిమాలోని విషయాలను మీతో పంచుకోవడానికి ఇక్కడకు రావడం జరిగింది" అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలకు ఆర్జీవీ ఇచ్చిన సమాధానాలు..

అర్జీవీ మీలో వున్న ధైర్యం, భయం అనేది లేకపోవడం వంటి అంశాలు సగం నన్ను హగ్ చేసుకొని ఇస్తారా?

నేను ఇవ్వను. మగవాళ్ళను హగ్ చేసుకునే వాడిలా కనిపిస్తున్నానా! మీరు పవన్ కళ్యాణ్‌తో సినిమా డైరెక్ట్ చేస్తారా?

నేను చచ్చాక ఆయనతో డైరెక్ట్ చేస్తాను.

సందీప్ వంగా కాంబినేషన్‌లో మీ సినిమా ఆశించవచ్చా?

అంటే ఏంటి? నేను హీరోగా అయన డైరెక్ట్ చేయాలా? ఆయన హీరోగా నేను డైరెక్ట్ చేయాలా? ఇద్దరం దర్శకులం అదెలా సాధ్యం కుదరదు. సినిమా వుండదు.

# ఉక్కు సత్యాగ్రహం శతదినోత్సవ వేడుకలు



విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాయుద్ధనౌక గద్దరన్న ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం'. జనంస్టార్ సత్యారెడ్డి స్వీయ దర్శకత్వంలో రూపొందిన సినిమా ఇది. తాజాగా ఈ చిత్ర శతదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో నంది అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శక, నిర్మాత కారెం వినయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, సీనియర్ నటుడు, జీవీఎంసీ బ్రాండ్ అంబాసిడర్ ప్రసన్న కుమార్, ప్రముఖ సినీ నిర్మాత కారం మమత, ప్రముఖ గేయ రచయిత, గాయకులు మజ్జి దేవిశ్రీ, ప్రముఖ సినీ దర్శకులు రాకేష్ రెడ్డి, యాది కుమార్, శుభశ్రీ అన్నె ఇవాంజెలిన్ తో బాటు అనేకమంది ప్రముఖ దర్శక, నిర్మాతలు నటీనటులు వైజాగ్ పౌర గ్రంథాలయంలో వెండి కిరీటంతో శాలువాలతో, గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉక్కు సత్యాగ్రహం చిత్ర దర్శక, నిర్మాత, హీరో సత్యారెడ్డి మాట్లాడుతూ.."తెలుగు ప్రజల జీవనాడి విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం గద్దర్ అన్న లాంటి లెజెండ్ తో ఉక్కు సత్యాగ్రహం చిత్రాన్ని నిర్మించాను.ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 150 థియేటర్లో విడుదల చేశాం. కొన్నిచోట్ల శత దినోత్సవాలు కూడా జరుపుకోవటం ఆనందంగా ఉంది. తెలుగు జాతి కోసం ఉక్కు సత్యాగ్రహం సినిమాను నిర్మించిన తను ఇండియా గొప్పతనం ప్రపంచానికి తెలియజేయడం కోసం త్వరలో "ఇండియా ద గ్రేట్ " అనే బాలీవుడ్ చిత్రాన్ని ప్రముఖ నటీనటులతో నిర్మిస్తానన్నారు.విశాఖపట్నంలో ఒక ఫిలిం స్టూడియోని కూడా నిర్మించే ఆలోచన తనకి ఉందని, ఈ స్టూడియో ద్వారా కొత్త కళాకారులని ప్రోత్సహిస్తానని చెప్పారు..".

# ప్రభాస్ నెక్స్‌ట్ లెవల్ ప్లానింగ్?

బాహుబలిలో వారియర్ కింగ్ పాత్రలో అద్భుతంగా నటించాడు ప్రభాస్. 6.2 అడుగుల కటౌట్‌తో అతడు చేసిన మ్యాజిక్ అంతా ఇంతా కాదు. రారాజు అంటే ఇలా ఉండాలి. వారియర్ అంటే ఈ స్టైల్లో విరుచుకుపడాలి అని దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు మనస్ఫూర్తిగా అతడిని అభినందించారు. బాహుబలి ప్రభావం ఆ తర్వాత ప్రభాస్ కెరీర్ ఆద్యంతం కనిపించింది. ఒక పౌరాణిక జానపద కథను, ఇతిహాసాన్ని ముందుకు నడిపించే సత్తా డార్లింగ్ ప్రభాస్ కి ఉందని నిరూపణ అయింది. సూపర్ హీరో క్వాలిటీస్ ప్రభాస్ లో పుష్కలంగా ఉన్నాయని నిరూపణ అయ్యాక, లార్జర్ దేన్ లైఫ్ పాత్రల్లో అతడి సాహసాలకు అడ్డు ఆపూ లేదు.సాహోతో అతడు భారీ ప్రయోగం చేసాడు. ఈ యాక్షన్ అడ్వెంచర్‌లో సూపర్ హీరోగా అతడి నటనకు జనం నీరాజనాలు పలికారు. నెగెటివ్ టాక్ వచ్చినా సాహో ఓపెనింగ్స్ ట్రేడ్ పండితులను సైతం ఆశ్చర్య పరిచాయి. బాహుబలి ఒక ఇతిహాస కథగా అతడిని అద్భుతంగా ఆవిష్కరించగా, మాఫియా కథతో సాహో మరో భిన్నమైన ప్రయత్నం. ఇదిలా ఉండగానే ఓంరౌత్‌తో ఆదిపురుష్ లాంటి మరో సాహసం చేసాడు. కానీ దర్శకుడి అభిరుచి నాశిరకం ఆలోచనలు ప్రభాస్ విజన్‌ని దెబ్బ తీసాయి. అయినా ప్రభాస్ కటౌట్ నటనకు ఎప్పుడూ వంకలు పెట్టలేదు జనం. ప్రశాంత్ నీల్ సలార్‌లో ప్రభాస్ యాక్షన్ మోడ్ పీక్స్‌ని టచ్ చేసింది. వరుస సినిమాల్లో అతడు సూపర్ పాన్ ఇండియన్ స్టార్ డమ్ ఎలా ఉంటుందో చూపించాడు. ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రధాన పౌరాణిక కథలు.. అడ్వెంచర్ థ్రిల్లర్ లకు ప్రభాస్ కేరాఫ్ అడ్రెస్‌గా మారుతున్నాడని చర్చ సాగుతోంది. అతడు రోజు రోజుకు షైన్ అవుతున్నాడు. తన స్థాయిని పెంచుకునే ప్రాజెక్టుల కోసం మంతనాలు సాగిస్తున్నాడు. ప్రభాస్‌తో సలార్ లాంటి మ్యాసివ్ యాక్షన్ సినిమాని రూపొందించిన ప్రశాంత్ నీల్ తదుపరి ప్రభాస్‌తో కలిసి ఒక ఇతిహాస పౌరాణిక సినిమాకి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. దీనికి తోడు ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థలలో ఒకటి ప్రభాస్ ప్రధాన పాత్రలో అతి భారీ పౌరాణిక చిత్రం తెరకెక్కించేందుకు ప్రస్తుతం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.భారీ కాన్వాస్‌తో బిగ్ స్కేల్ పౌరాణికాలు, అడ్వెంచర్ థ్రిల్లర్ల కోసం ప్రభాస్ సిద్ధమవుతున్నాడు. అతడు ఇండియాలో బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్ అనడంలో సందేహం లేదు.



# ఎన్టీఆర్ ఆర్ట్స్ టైటిల్ 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ లుక్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ నందమూరి కళ్యాణ్‌రామ్ 21లో విజయశాంతి ఐపిఎస్ ఆఫీసర్‌గా పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు భారీ స్థాయిలో నిర్మిస్తునారు. మహిళా దినోత్సవం సందర్భంగా, నందమూరికళ్యాణ రామ్21 మేకర్స్ మూవీ ఇంపాక్ట్ ఫుల్ టైటిల్ 'అర్జున్ S/O వైజ యంతి'గా రివిల్ చేస్తూ అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ కళ్యాణ్ రామ్, విజయశాంతి పాత్రలని ఇంటెన్స్ డైనమిక్‌గా ప్రజెంట్ చేస్తోంది. మండుతున్న జ్వాలల మధ్య దృఢ సంకల్పంతో నడస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఫ్యాక్టరీ లాంటి వాతావరణం, చెల్లాచెదురుగా ఉన్న ఇనుప గొలుసులు ఇంటన్సిటీని పెంచుతున్నాయి. మ్యాసీవ్ హ్యాండ్ కప్స్ పాత్రలను కలుపుతున్నాయి, వారి బాండింగ్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. కళ్యాణ్ రామ్ రా పవర్, కళ్ళులో ఇంటన్సిటీతో అదరగొట్టారు. విజయశాంతి ఖాకీ దుస్తులలో ఆజ్ఞాపిస్తూ కనిపించారు, పోస్టర్ ఫెరోషియస్ వైబ్‌ను మరింత పెంచుతుంది. టైటిల్‌ను "S", "O" అక్షరాలు గొలుసుతో అనుసంధానిం చబడి చూపించడం సినిమా థీమ్‌కు సింబాలిక్‌గా ప్రజెంట్ చేస్తోంది. టైటిల్, ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి.



# ఇదంతా ఫేమస్ అవ్వడం కోసమే?



ఎలాంటి అంచనాలు లేకుండా రిలీజ్ అయిన చిన్న సినిమాలు సంచలనమైతే అందులో నటీనటులు ఓవర్ నైట్ లో ఫేమస్ అయిపోతారు. అలాంటి చిన్న సినిమాల్లో ఇటీవల రిలీజ్ అయిన ప్రదీప్ రంగనాద్ నటించి డ్రాగన్ ఒకటి. తెలుగు, తమిళ్ లో ఈ సినిమా మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రదీప్ సంగతి పక్కన బెడితే ఇందులో సెకెండ్ హీరోయిన్‌గా నటించిన కయాదు లోహర్ బాగా ఫేమస్ అయింది. అమ్మడు స్కిన్ షోతో కుర్రాళ్లలో కాకలు పుట్టించింది. సొగసరి అందానికి యువత ఫిదా అవుతుంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనూ నిలిచింది. అప్పుడే తెలుగు సినిమాలు కూడా సైన్ చేస్తుందనే ప్రచారం జరుగుతోంది. విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఓ సినిమాలో ఎంపికైందని సమాచారం. అయితే ఈ భామ కోలీవుడ్‌లో ఇద్దరు స్టార్ హీరోల అభిమానుల మధ్య పెద్ద చిచ్చే రేపింది. ఇటీవల ఓ కాలెజ్ ఈవెంట్లో అభిమానులు మీకు ఇష్టమైన హీరో ఎవరని అడిగితే తలపతి విజయ్ పేరు చెప్పింది. సర్ అంటే చాలా ఇష్టమని తెలిపింది. అందులోనూ విజయ్ నటించిన తేరి సినిమా ఎన్నిసార్లు చూసానో? తనకే తెలియదదంది. అయితే ఇదే బ్యూటీ గతంలో తన అభిమాన హీరోగా ధనుష్ పేరు చెప్పింది. అతడి హిట్ సినిమాల గురించి తెగ పొగిడేసింది. ఇలా ఇద్దరుహీరోల పేర్లు చెప్పడంతో? ఆ హీరోల అభిమానుల మధ్య చిచ్చు రేగింది. ఇద్దరు హీరోల అభిమానులు కయాదు ను లైక్ చేసిన వారు కావడంతో ఈ కుంపంటి మొదలైంది. కయాదు కు మా హీరో మాత్రమే క్రష్ అంటూ ఇరువురు హీరోల అభిమానులు సోషల్ మీడియాలో యుద్దానికి తెర తీసారు.

# అక్కను రీ లాంఛ్ చేసే ప్లాన్‌లో...?

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన నాని ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా తన కెరీర్ ను స్టార్ట్ చేశాడు. ఆ తర్వాత అష్టాచెమ్మా సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చి మంచి హిట్ అందుకున్నాడు. సినిమాల మీద అవగాహనతో మంచి కథలను ఎంపిక చేసుకుని నేచురల్ స్టార్ ట్యాగ్ ను కూడా సొంతం చేసుకున్నాడు నాని. ఇప్పుడు నానితో సినిమా అంటే మినిమం గ్యారెంటీ అనేస్తున్నారు దర్శకనిర్మాతలు. ప్రస్తుతం నాని హిట్3, ది ప్యారడైజ్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే నాని సొంతంగా వాల్ పోస్టర్ సినిమాస్ అనే బ్యానర్ ను స్థాపించి, అందులో కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలు నిర్మిస్తున్నాడు. ఆల్రెడీ నాని తన బ్యానర్ ద్వారా ప్రశాంత్ వర్మ, శైలేష్ కొలను లాంటి టాలెంటెడ్ డైరక్టర్లను పరిచయం చేశాడు. ఇప్పుడు మరో కొత్త టాలెంట్ రామ్ జగదీష్ ను పరిచయం చేస్తూ కోర్టు అనే సినిమాను నిర్మించాడు నాని. ప్రియదర్శి ప్రధానపాత్రలో నటించిన ఈ సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా సక్సెస్‌పై నాని చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. అయితే కొన్ని రోజు లుగా నాని సొంత బ్యానర్ లో నిర్మిస్తున్న సినిమాలకు సంబంధించిన బాధ్యతలను తన అక్క దీప్తి దగ్గరుండి మరీ చూసుకుంటుంది. ప్రతీ విషయంలో ఇన్వాల్వ్ అవుతూ ఆయా సినిమాల టీమ్ తో చాలా క్లోజ్ గా అసోసియేట్ అవుతున్నట్టు తెలుస్తోంది. గతంలో దీప్తి మీట్ క్యూట్ అనే సిరీస్ తో డైరెక్టర్ గా డెబ్యూ చేసిన విషయం తెలిసిందే. మీట్ క్యూట్ సోనీ లివ్ లో స్ట్రీమింగ్ కు అందుబాటులో ఉంది. మీట్ క్యూట్ వచ్చి కూడా చాలా రోజులవుతుంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు నాని తన అక్క దీప్తిని డైరెక్టర్ గా తిరిగి రీలాంచ్ చేయనున్నట్టు తెలుస్తోంది. రీసెంట్ గా దీప్తి చెప్పిన కథకు నాని గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని, ప్రస్తుతం దానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయని తెలుస్తోంది.





దిశాపటానీ

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044